**విలేఖరులు కావలెను**

ప్రతిక రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:20 | శనివారం ఆగస్ట్ 29, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


### ప్రచురణ వివాదంలో

## సోనియా ఆత్మకథ..

- స్పందించిన పెంగ్విన్ ఇండియా
- సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్'
- పుస్తక ప్రచురణపై వస్తున్న వార్తలు అవాస్తవం: పెంగ్విన్
- కంటెంట్ మార్పుల కారణంగా వైదొలిగినట్లు వచ్చిన వార్తలపై ఖండన
- పుస్తకంపై కొన్ని చర్చలు జరిపామని పెంగ్విన్ వెల్లడి
- కొన్ని కారణాలతో ప్రచురణ బాధ్యతలు తీసుకోలేదని స్పష్టత
- రచయితతో జరిగిన రహస్య చర్చలపై వ్యాఖ్యానించబోమని ప్రకటన
- 544 పేజీల ఆత్మకథ నవంబరు 10న విడుదల కానుంది
- తన జీవిత జ్ఞాపకాలను పంచుకోవడం అంత సులువు కాలేదని సోనియా వ్యాఖ్య

2లో



# ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌లకు మోదీ

## రేపట్నుంచీ నాలుగు రోజుల విదేశీ పర్యటన

- ఆగస్టు 29--సెప్టెంబరు 1 వరకు నాలుగు రోజుల విదేశీ పర్యటన
- తొలుత ఉజ్బెకిస్థాన్‌లో తాష్కెంట్ పర్యటన
- అధ్యక్షుడు మిర్జియోయెవ్‌తో ద్వైపాక్షిక చర్చలు
- వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధనం, విద్యపై చర్చ
- అనంతరం కిర్గిస్థాన్‌లో ఎస్‌సీవో సదస్సు
- పుతిన్‌తో ప్రత్యేక భేటీకి అవకాశం
- ఎస్‌సీవో ప్లీనరీలో మోదీ ప్రసంగం
- నోమాడ్ గేమ్స్ ప్రారంభ వేడుకల్లో పాల్గొననున్న మోదీ



దిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ద్వైపాక్షిక, బహుపాక్షిక సమావేశాలకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 29 నుంచి సెప్టెంబరు 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌లలో మోదీ పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా కిర్గిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో పాల్గొని, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈ భేటీలో ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను నేతలిద్దరూ సమగ్రంగా సమీక్షించనున్నారని విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి సిబీ జార్జ్ తెలిపారు. కిర్గిస్థాన్ అధ్యక్షుడు సాదిర్ జాపరోవ్ ఆహ్వానం మేరకు ఎస్‌సీవో సదస్సుకు హాజరవుతున్న మోదీ చివరిరోజు ప్లీనరీలో ప్రసంగిస్తారు. ఎస్‌సీవో దేశాల ఇతర నేతలతో కలిసి ఆరో వరల్డ్ నోమాడ్ గేమ్స్ ప్రారంభ వేడుకలకు మోదీ హాజరవుతారు. ఎస్‌సీవో సదస్సుకు పుతిన్‌తోపాటు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తదితరులు హాజరయ్యే అవకాశముంది. 2017 నుంచి భారత్ పూర్తిస్థాయి సభ్య దేశంగా ఉన్న ఈ శిఖరాగ్ర సదస్సు 25వ వార్షికోత్సవాన్ని జరుపుకోనుంది.

2లో

### భారత్‌కు రానున్న 'జావెలిన్'..

## భుజంపై నుంచే శత్రువుకు గురి..!



- అమెరికాతో జావెలిన్ క్షిపణుల కొనుగోలు ఒప్పందం
- ఒప్పందంపై భారత సైన్యం సంతకం
- కొనుగోలు చేసే క్షిపణుల సంఖ్య, ధర వివరాలు వెల్లడి కాలేదు
- జావెలిన్ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిసైల్
- భుజంపై నుంచి ట్యాంకులపై ప్రయోగించే సామర్థ్యం
- రియాక్టివ్ ఆర్మర్‌ను ఛేదించి ట్యాంకులను ధ్వంసం చేయగలదు
- రేథియాన్, లాక్‌హీడ్ మార్టిన్ అభివృద్ధి

భారత అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరనుంది. అధునాతన జావెలిన్ క్షిపణులను కొనుగోలు చేసేందుకు అమెరికాతో భారత్‌కు ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని మన దేశంలోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ శుక్రవారం వెల్లడించారు. ఇరు దేశాల మధ్య సమర్థవంతమైన ద్వైపాక్షిక రక్షణ భాగస్వామ్యాన్ని ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.
యూఎస్ ఫారిన్ మిలిటరీ సేల్స్ ప్రక్రియలో భాగంగా ఈ క్షిపణుల కొనుగోలుకు సంబంధించిన అంగీకార పత్రాలపై భారత సైన్యం తాజాగా సంతకం చేసింది.

2లో

# ప్రజల భాగస్వామ్యంతోనే మెరుగైన ఫలితాలు

## నియోజకవర్గాల విజన్ ప్లాన్ అమలుపై సీఎం చంద్రబాబు

- విజన్ ప్లాన్ అమలు పనితీరుకు ప్రామాణికం
- ప్రజాప్రతినిధులు నిరంతరం సమీక్షించాలి
- అన్ని స్థాయిల్లో పొలిటికల్ గవర్నెన్స్ ఉండాలి
- నియోజకవర్గాల విజన్ ప్లాన్‌కు జాతీయ గుర్తింపు
- క్షేత్రస్థాయి సమస్యలకు త్వరిత పరిష్కారం
- ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- విద్యా, వైద్య రంగాల బలోపేతానికి ప్రాధాన్యం

**అమరావతి, ఆగస్టు 28 :** రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచేందుకు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేలా నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పేదరిక నిర్మూలన, ప్రజా సమస్యల త్వరిత పరిష్కారం, సుపరిపాలనే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన స్వర్ణ నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్ అమలుపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో భాగంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్టనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా విజన్ ప్లాన్ రూపొందించుకుని పనిచేయడం దేశంలోనే ప్రథమంగా ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్నామని, దీనికి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని తెలిపారు.

2లో





## ఆయిల్‌పామ్ సాగు విస్తరణ కార్యక్రమం వేగవంతం చేయాలి:

- రైతులకు సకాలంలో ఆయిల్‌పామ్ మొక్కల సరఫరా
- వ్యవసాయ యాంత్రీకరణతో సాగు ఖర్చులు తగ్గించేలా చర్యలు
- పనిముట్ల ఎంపిక, పంపిణీ ప్రక్రియ వేగవంతం
- యాంత్రీకరణ రాయితీని నేరుగా రైతుల ఖాతాల్లో జమ
- ఆగస్టులో ఇప్పటివరకు 1.17 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- ఫెర్టిలైజర్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశం
- రైతు వేదికలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై సమీక్ష



2లో






## చెత్త రహిత మున్సిపాలిటీలే లక్ష్యం:

### మంత్రి పొంగూరు నారాయణ



2లో

- 150 లక్షల టన్నుల లెగసీ వేస్ట్ తొలగింపు
- అక్టోబర్ 2 నాటికి పనులు పూర్తి కావాలి
- 6 ప్లాంట్లతో వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి
- డంపింగ్ యార్డుల రహితంగా రాష్ట్రం

**అమరావతి, ఆగస్టు 28 :** రాష్ట్రంలో లెగసీ వేస్ట్ తొలగింపు, ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్ల ఏర్పాటు పనులపై పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం వదిలి వెళ్లిన 150 లక్షల టన్నుల లెగసీ వేస్ట్‌ను యుద్ధప్రాతిపదికన తొలగిస్తున్నామని తెలిపారు. భూమిపైన ఉన్న చెత్తను ఇప్పటికే తొలగించామని, భూమి లోపల ఉన్న వ్యర్థాలను కూడా అక్టోబర్ 2 నాటికి పూర్తిగా తొలగించాలని అధికారులను ఆదేశించారు.

### రాయదుర్గంలో ఎకరం ధర

## రూ.269 కోట్లు..

### ప్రభుత్వానికి కాసుల పంట

TGIIC
INCLUSIVE • INDUSTRY READY • SUSTAINABLE

2లో

# సంపాదకీయం

## మార్కుల కోసం మాతృభాషపై నిర్లక్ష్యమా?!

నేడు రాష్ట్రంలో చాలామంది పిల్లలు తెలుగు మాట్లాడుతున్నారు కానీ, చదవలేరు,




రాయలేరు. పుట్టినప్పటి నుంచి అమ్మ మాట వింటూ, అమ్మ భాష మాట్లాడుతూ పెరిగిన విద్యార్థులు చదువులో మాత్రం మాతృ భాష తెలుగును పక్కన పెడుతున్నారు. ఇంటర్మీడియట్‌లో ఎక్కువ మార్కులు సాధించాలన్న ఉద్దేశంతో చాలామంది తల్లిదండ్రులు, విద్యాసంస్థలవారు కూడా విద్యార్థులను తెలుగుకు బదులుగా సంస్కృతం లేదా ఇతర భాషలను రెండో భాషగా ఎంచుకొమ్మని ప్రోత్సహిస్తున్నారు.

తెలుగును రెండో భాషగా తీసుకుంటే పరీక్షలో బాగా రాసినా కూడా తక్కువ మార్కులే వస్తాయనీ, అదే సంస్కృతాన్ని ఎంచుకుంటే ఎక్కువ మార్కులు వస్తాయనీ విద్యార్థులు భావిస్తున్నారు. ఇది విద్యార్థుల తప్పు కాదు. తల్లిదండ్రుల తప్పు అని కూడా అనలేము. ఈ విషయంలో మనం మొత్తం విద్యా వ్యవస్థ తీరుపైనే పునరాలోచించాల్సిన అవసరం ఉంది. ?ఇంటర్మీడియట్‌లో సెకండ్ లాంగ్వేజ్ ఆప్షన్ తెలుగు లేకుండా చేయడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది.

ఆంధ్రప్రదేశ్‌లో 2025--26 విద్యాసంవత్సరానికి సంబంధించి పదో తరగతి ఫలితాలను చూస్తే తెలుగు భాషలో విద్యార్థులు ఎంతగా వెనుకబడిపోతున్నారన్నది తెలుస్తుంది. మొత్తం 6,17,827 మంది పరీక్ష రాస్తే.. ఫెయిల్ అయిన విద్యార్థులు 91,150 మంది. ఇందులో తెలుగులో ఫెయిల్ అయిన విద్యార్థులు 37,679. మరోపక్క ఇంగ్లీష్‌లో 8,771 మంది, హిందీలో 1,436 మంది మాత్రమే ఫెయిలయ్యారు. విద్యార్థులు మాతృభాషలోనే వెనుకబడుతున్నారంటే, అది కేవలం విద్యార్థుల సమస్య కాదు. తెలుగు ప్రశ్న పత్రాలు రూపుదిద్దే, మూల్యాంకనం చేసే సరళినే మార్చాల్సిన అవసరం ఉంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ మూల్యాంకన మార్గదర్శకాల ప్రకారం సంస్కృత ప్రశ్నలకు తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో సమాధానాలు రాసే అవకాశం ఉండటంతో 100కి 99 మార్కులు సాధించడం సులభమవుతోందన్న అభిప్రాయం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఉంది. 90శాతం ప్రైవేట్ కళాశాలలు తెలుగును ఒక ద్వితీయ భాషగా అందించడం లేదు. ఇది మారాలి. పదో తరగతి వరకు అన్ని బోర్డుల్లో తెలుగును తప్పనిసరిగా బోధించినప్పుడు, ఇంటర్మీడియట్ స్థాయిలో సంస్కృతానికి ఇంత ప్రాధాన్యం ఎందుకు? ఇంటర్‌లో రెండో భాషగా తెలుగు, హిందీ, ఉర్దూ వంటి భాషలను ఎంచుకునే విద్యార్థులకు ఒక విధమైన మార్కుల విధానం, సంస్కృతం ఎంచుకునే విద్యార్థులకు మరో విధమైన ప్రయోజనం ఉండటం ఎందుకు?

అలాగే తెలుగు భాషకు మూల్యాంకనం కూడా కఠినంగా ఉందన్న అభిప్రాయం ఉంది. పేపర్ దిద్దే సమయంలో అక్షరదోషాలు, వ్యాకరణ దోషాలు, వాక్య నిర్మాణం వంటి అంశాలపై కఠినంగా ఉండటం వల్ల విద్యార్థులు మార్కులు కోల్పోయే పరిస్థితి ఉంది. అందువల్ల తెలుగులో 80--85 మార్కుల కంటే ఎక్కువ సాధించడం విద్యార్థులకు కష్టంగా మారుతోంది. దీనిని కూడా మనం తక్షణమే సమీక్షించాలి. ?విద్యార్థులు, తల్లిదండ్రుల మనసుల్లో “తెలుగు చదివితే భవిష్యత్తుకు నష్టం ఉండదు” అన్న నమ్మకాన్ని మన విద్యా వ్యవస్థ కల్పించాలి.? ప్రస్తుతం ఇంటర్మీడియట్‌లో సాధించే మార్కులు ూా జుూాజుజు వంటి ప్రవేశ పరీక్షల అవకాశాలను ప్రభావితం చేస్తున్నాయి. జీజుజు మీఱఅ/ూాంఙుఅఎవం ప్రవేశానికి 75శాతం ఇంటర్మీడియట్ మార్కులు అర్హతగా ఉన్నాయి. ఇంటర్మీడియట్‌లో సాధించే మార్కులు, రాబోయే కాలంలో చీజుజు వంటి ప్రవేశ పరీక్షల ర్యాంకులను కూడా ప్రభావితం చేయవచ్చు.

ఇలాంటి పరిస్థితిలో తెలుగును రెండో భాషగా తీసుకుని 20--30 మార్కులు కోల్పోవటానికి విద్యార్థులు సిద్ధంగా ఉండరు. అందుకే తెలుగుకు బదులుగా సంస్కృతం తీసుకుంటున్నారు. భాష ఏదైనా నేర్చుకోవచ్చు. సంస్కృతం, హిందీ, ఇంగ్లీష్... అన్నీ అవసరమే. కానీ మార్కుల కోసం మాతృభాషను వదులుకోవాల్సిన పరిస్థితి మాత్రం రాకూడదు. మాతృభాషను ఎంచుకున్నా విద్యార్థులు మార్కులు కోల్పోని విద్యా వ్యవస్థ మనకు కావాలి. ?తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన మన రాష్ట్రంలో తెలుగు మృత భాషగా మారకుండా కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది.

మెగా డీఎస్సీ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర, మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్, స్మార్ట్ క్లాస్ రూమ్స్... ఇలా విద్యారంగ పరిధిలో ఎన్నో సంస్కరణలను తీసుకువచ్చిన మంత్రి నారా లోకేశ్ తెలుగు భాష విషయంలో కూడా అభివృద్ధిని సాధించగలరు.? ప్రభుత్వం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలి. తెలుగు, సంస్కృతం, హిందీ వంటి అన్ని భాషలకు న్యాయమైన, సమానమైన మార్కుల విధానం ఉండేలా ప్రస్తుత విద్యా విధానాన్ని సమీక్షించాలి. తెలుగు ప్రశ్న పత్రాన్ని, తెలుగు సిలబస్‌ను కూడా పునఃపరిశీలించాలి. ప్రస్తుత కాలానికి అనుగుణంగా, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా తెలుగు బోధన ఉండాలి. తెలుగును కాపాడేందుకు తెలుగులో కూడా 99 మార్కులు వచ్చే విధంగా ప్రశ్న పత్రాల అమరికను మార్చాలి.

## ఆసుపత్రిలో చేరిన వైకాపా నేత అంబటి రాంబాబు



హైదరాబాద్: వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చేరారు. పరీక్షలు చేసిన వైద్యులు ఆయనకు యాంజియోప్లాస్టీ చేసి స్టెంట్ వేశారు. ప్రస్తుతం అంబటి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## మేం చేసిన పనుల క్రెడిట్‌ను చోరీ చేసే వ్యక్తి జగన్: మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి

ఒంగోలు: తాము చేసిన పనుల క్రెడిట్‌ను చోరీ చేసే వ్యక్తి జగన్ అని మంత్రి లోకేశ్ విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయకుండా అప్పట్లోనే ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. ఒంగోలులో మంత్రి లోకేశ్ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా వైకాపాపై విమర్శలు గుప్పించారు. డీఎస్సీపై చర్చించేందుకు ఎక్కడికైనా వస్తా.. సిద్ధమా? అని వైకాపా అధినేత జగన్‌కు సవాల్ విసిరారు. ఈ ఏడాది.. వచ్చే ఏడాది సైతం డీఎస్సీ నిర్వహిస్తామన్నారు. వైకాపా హయాంలో చేసిన తప్పులకు కొందరు జైళ్లకు వెళుతున్నట్లు మంత్రి లోకేశ్ చెప్పారు. వైకాపా ప్రభుత్వ హయాంలో బీసీలను అనేక ఇబ్బందులకు గురిచేసినట్లు తెలిపారు. తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై దొంగ కేసులు పెట్టారన్నారు. కార్యకర్తలు తమను సంప్రదిస్తే దొంగ కేసులు ఎత్తివేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఒంగోలులో పోతురాజు కాలువ బాగుచేసే బాధ్యత తీసుకుంటానన్నారు. దామచర్ల జనార్దన్ గెలిచాక ఒంగోలు రూపురేఖలు మారాయన్నారు. ఈ నగరంలో నీటి కొరత ఉందని.. అమృత్ ద్వారా సమస్య పరిష్కరించనున్నట్లు లోకేశ్ తెలిపారు.

## ‘అదృష్టమంటే ఇదేనేమో’..

మొదటి పేజీ తరువాయి

“ఇలాంటి సందర్భాలు చాలా అరుదు. చిన్న పిల్లలు దేవుళ్లతో సమానం. చిన్నారులు స్వచ్ఛమైన మనసు కలిగినవారు. ఆ దేవుడి ఆశీర్వాదం, ప్రభుత్వ సహకారంతో వారి కల నేరవేరుతున్నందున ఆ కుటుంబం సొంతింటిలో జీవితాంతం చల్లగా బతకాలని, ఆ ఆడబిడ్డను ఆశీర్వదించాను” అని పేర్కొంటూ వీడియోను షేర్ చేశారు.

మరోవైపు, నేటి నుంచి ఈ నెల 31వ తేదీ వరకు 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుమారు 8 వేల ఫ్లాట్లకు లక్కీడ్రా నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రోజుకు నాలుగు నియోజకవర్గాల చొప్పున ఈ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 480 ఫ్లాట్లకు 600 మంది లబ్ధిదారులను లక్కీడ్రా ద్వారా ఎంపిక చేస్తామని, అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో తుది పరిశీలన చేస్తారన్నారు. వీరిలో ఎవరైనా అనర్హులుగా తేలితే మిగిలిన 120 మందిలోని అర్హులకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. క్యూర్ పరిధిలో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పొంగులేటి తెలిపారు. మరో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తయిందని, ఆయా నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం సెప్టెంబర్ 3వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని వెల్లడించారు.

## రాయదుర్గంలో ఎకరం ధర రూ.269 కోట్లు..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో భూముల ధరలు మరోసారి రికార్డు సృష్టించాయి. రాయదుర్గంలో ఎకరం భూమి ధర ఏకంగా రూ.269 కోట్లు పలికింది. వారం క్రితం ఇక్కడే ఎకరం ధర రూ.264 కోట్లు పలకగా, తాజాగా దాని పక్కనే ఉన్న ప్లాట్‌లో ఎకరానికి రూ.269 కోట్లు పలకడం విశేషం. రాయదుర్గం సర్వే నంబరు 83/1లోని 5.38 ఎకరాలకు తాజాగా టీజీఐఐసీ వేలం నిర్వహించింది. కనీస ధర రూ.175 కోట్లుగా నిర్ణయించింది. రూ.10 కోట్లు ముందస్తుగా చెల్లించిన వారికి ఆన్‌లైన్ వేలంలో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు. దీంతో పలు రియల్ ఎస్టేట్ సంస్థలు వేలంలో పోటీపడ్డాయి. చివరికి వంశీరాం బిల్డర్స్ ఎకరానికి రూ.269 కోట్ల చొప్పున 5.38 ఎకరాలను కొనుగోలు చేసింది. దీంతో టీజీఐఐసీ కాసుల పంట పండినట్లైంది. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి సుమారు రూ.1,447 కోట్లు సమకూరాయి.

## ఆయిల్‌పామ్ సాగు విస్తరణ కార్యక్రమం వేగవంతం చేయాలి:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ కార్యక్రమం మరింత వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. రైతుల్లో పెరుగుతున్న ఆసక్తికి అనుగుణంగా మొక్కల లభ్యత పెంచడంతోపాటు సకాలంలో మొక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సచివాలయంలో వ్యవసాయ, సహకార శాఖల పరిధిలోని పలు అంశాలపై ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ పురోగతి, ఆయిల్‌పామ్ సాగు విస్తరణ, రసాయన ఎరువుల లభ్యత, యూరియా సరఫరా, ఇబ్బందులు, వ్యవసాయ యాంత్రీకరణ, రైతు వేదికలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు తదితర అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రైతులకు వ్యవసాయ పనులు సులభతరం చేయడంతోపాటు సాగు ఖర్చులు తగ్గించేందుకు అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు అందించాల్సిన పనిముట్లను ఖరారు చేసినట్లు తెలిపారు.

రైతుల అవసరాలకు అనుగుణంగా పనిముట్లను ఎంపిక చేసి పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈసారి యాంత్రీకరణ పథకం కింద అందించే రాయితీ నిధులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. యూరియా సరఫరాలో ఇబ్బందులు లేవని.. కేంద్రం ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ యాప్ ద్వారా వచ్చే సమస్యలు పరిష్కరిస్తూ రైతులకు యూరియా సరఫరా చేస్తున్నామని మంత్రి తుమ్మల తెలిపారు. ఆగస్టు సరఫరా ప్రణాళికలో భాగంగా 1.50 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 1.17 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి తెప్పించగలిగామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఫెర్టిలైజర్ యాప్ వినియోగం, యాప్‌లో బుకింగ్, లభ్యత, కొనుగోలు ప్రక్రియ వంటి అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను తుమ్మల ఆదేశించారు.

## ప్రచురణ వివాదంలో సోనియా ఆత్మకథ..

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తన జీవిత ప్రయాణంపై ‘బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్’ పేరిట ఆత్మకథను తీసుకువస్తోన్న సంగతి తెలిసిందే. దీని ప్రచురణకు సంబంధించి నెట్టింట ఓ వార్త చక్కర్లు కొట్టింది. కంటెంట్ మార్పు విషయంలో వచ్చిన విభేదాల కారణంగా పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా ఈ పుస్తక ప్రచురణ నుంచి వైదొలిగినట్లు ప్రచారం జరిగింది. దీంతో ఈ ఊహాగానాలపై పెంగ్విన్ ఇండియా తాజాగా స్పందించింది. ఆ వార్తలు అవాస్తవమని తెలిపింది.

“‘బిలాంగింగ్’ పుస్తకానికి భారత్‌లో పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా ప్రచురణకర్త కాదు. ఈ పుస్తకంలో ప్రతిపాదించిన మార్పులను చేసేందుకు రచయిత తిరస్కరించినందుకే మేం బుక్ పబ్లిష్ చేయకూడదని నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇవి వాస్తవ పరిణామాలకు భిన్నంగా ఉన్నాయి. ఒక, ప్రచురణకర్తగా వాస్తవాలను సరిచూసుకోవడం మా బాధ్యత. అందుకు అవసరమైతే రచయితలకు కొన్ని సిఫార్సులు కూడా చేస్తుంటాం. ఇది పబ్లిషింగ్ ప్రక్రియలో సాధారణ ప్రక్రియే. ఈ పుస్తకం విషయంలోనూ మేం కొన్ని చర్చలు జరిపాం. ఆ సమయంలో ప్రచురణకు ఆసక్తిగా ఉన్నప్పటికీ.. కొన్ని కారణాల వల్ల ఆ బాధ్యతలను తీసుకోలేదు. అయితే, ఇక్కడ రచయితతో జరిగిన రహస్య చర్చలపై మేం వ్యాఖ్యానించబోం” అని పెంగ్విన్ ఇండియా తమ ప్రకటనలో పేర్కొంది.

**న్యూయార్క్‌లో భాగవత్ పర్యటనపై రాద్ధాంతం**

‘బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్’ పేరిట సోనియా గాంధీ 544 పేజీల ఆత్మకథ నవంబరు 10న పాఠకుల ముందుకు రానుంది. “నా జీవితాన్ని అక్షరబద్ధం చేయడమంటే నా మనసు లోతుల్లో దాచుకున్న జ్ఞాపకాల దొంతరలను విడమర్చడం, అనుభవాలను పంచుకోవడమే. నా జీవితం గురించి రాయడం నాకు అంత సులువు కాలేదు” అని సోనియా (రాశీఅఱఖ +ఖఱఅస్త్రఱ) ఇప్పటికే పేర్కొన్నారు. భారత్ ‘నాకు చెందిన అందమైన దేశం’ అని ఆమె అభివర్ణించారు.

## ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌లకు మోదీ

మొదటి పేజీ తరువాయి

కిర్గిస్థాన్ కంటే ముందు 29, 30 తేదీల్లో ఉజ్బెకిస్థాన్‌లో ప్రధాని పర్యటిస్తారు. ఆ దేశ అధ్యక్షుడు షౌకత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు తాష్కెంట్‌కు వెళతారు. ఇది ఉజ్బెకిస్థాన్‌లో మోదీకి నాలుగో పర్యటన. తాష్కెంట్‌లో మిర్జియోయెవ్‌తో మోదీ ప్రతినిధి స్థాయి చర్చలు జరపనున్నారు. భారత్ – ఉజ్బెకిస్థాన్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ చర్చల ప్రధాన ఉద్దేశం. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య, ప్రజల మధ్య సంబంధాలు వంటి అంశాలపై ఇరు దేశాల నేతలు చర్చించనున్నారు. తాష్కెంట్‌లో శాస్త్రి మెమోరియల్, తాష్కెంట్ స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మాగాంధీ కేంద్రాన్ని మోదీ సందర్శించనున్నారు.

## భారత్‌కు రానున్న ‘జావెలిన్’..

మొదటి పేజీ తరువాయి

అయితే, ఒప్పందం లో భాగంగా ఎన్ని క్షిపణులను మన దేశం కొనుగోలు చేస్తోంది..? మొత్తం ఖర్చెంత..? అన్న వివరాలు ఇంకా తెలియరాలేదు.

**ఏంటీ ‘జావెలిన్’ ప్రత్యేకత..?**

జావెలిన్ (ఞుఙవశ్రీఱఅ వీఱంంఱశ్రీవం).. ట్యాంక్ విధ్వంసకర క్షిపణి (ఏటీజీఎం–యాంటీ ట్యాంక్ గైడెడ్ మిసైల్). దీనిని భుజంపై నుంచి శత్రు ట్యాంకుల పైకి గురిపెట్టి ప్రయోగించవచ్చు. దీనిలో 3.7 అడుగుల క్షిపణి, డిస్పోజబుల్ లాంచ్ ట్యూబ్, కమాండ్ కంట్రోల్ యూనిట్ ఉంటాయి. వాస్తవానికి ట్యాంక్‌పైకి విధ్వంసకర ఆయుధాలను ప్రయోగించినప్పుడు.. ఆ ప్రదేశం నుంచి పొగ, వేడి వెలువడతాయి. ప్రత్యర్థులు హీట్ సెన్సర్లతో వాటిని గుర్తిస్తారు. కానీ, జావెలిన్‌లో తొలుత ట్యూబ్ నుంచి ఓ మోటర్ క్షిపణిని బయటకు కొంతదూరం విసురుతుంది. ఆ తర్వాత క్షిపణి మోటార్ పనిచేయడం మొదలుపెట్టి లక్ష్యం వైపు దూసుకెళుతుంది. దీనిని కంప్యూటర్‌తో నియంత్రిస్తారు. దీంతో కచ్చితంగా జావెలిన్‌ను ఎక్కడినుంచి ప్రయోగించారో శత్రువుకు అర్థం కాదు. ఈ లోపు ప్రయోగించిన వారు సురక్షిత ప్రదేశంలో దాక్కోవచ్చు.

రియాక్టివ్ ఆర్మర్ రక్షణ కవచాలను ఛేదించి.. ట్యాంకును ధ్వంసం చేసేలా దీనిలో రెండు దశల్లో పేలుడు పదార్థాలను అమర్చారు. తొలిదశలో కవచాన్ని ఛేదించి.. ఆ తర్వాత దశలో వార్‌హెడ్ ట్యాంక్‌ను ధ్వంసం చేస్తుంది. వీటిని అమెరికాకు చెందిన రక్షణరంగ దిగ్గజాలు రేథియాన్, లాక్‌హీడ్ మార్టిన్ సంస్థలు అభివృద్ధి చేశాయి. వీటి ఉత్పత్తి చాలా క్లిష్టమైన, ఖరీదైన వ్యవహారం. వీటి ధర దాదాపు 2 లక్షల డాలర్ల వరకూ ఉంటుందని అంచనా.

**ఉక్రెయిన్‌కు దేవదూత..**

రష్యాతో పోరులో ఉక్రెయిన్ ఈ క్షిపణులను విపరీతంగా వినియోగించింది. మాస్కోకు చెందిన పలు యుద్ధ ట్యాంకులను పేల్చేసింది. వీటి నుంచి తప్పించుకోవడం రష్యాకే సవాల్‌గా మారిందంటే.. వీటి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవచ్చు. అప్పట్లో ఈ క్షిపణులను ఉక్రెయిన్ వాసులు ‘దేవదూత’తో పోల్చారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే మెరుగైన ఫలితాలు

మొదటి పేజీ తరువాయి

**కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు**

నియోజకవర్గాల విజన్ ప్లాన్ అమలులో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల పాత్ర అత్యంత కీలకమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రూపొందించుకున్న కీ–పెర్ఫామెన్స్ ఇండికేటర్లకు అనుగుణంగా ఆయా రంగాల్లో వృద్ధి నమోదు చేసేలా పనిచేయాలని ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ఈ ప్రణాళికలో యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్టనర్లు, స్వర్ణ కార్యాలయాల సిబ్బంది కీలక బాధ్యత పోషిస్తారని, వీరంతా వినూత్నంగా ఆలోచించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

**సాంకేతికత వినియోగం**

స్థానికంగా ఉండే వనరుల లభ్యత ఆధారంగా నియోజకవర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వివిధ అంశాలకు సంబంధించిన సమగ్ర వివరాలు అందించేందుకు డేటా లేక్ సిద్ధం చేశామని, అందుబాటులో ఉన్న సమాచారాన్ని విశ్లేషించుకోవడంతో పాటు పూర్తి స్థాయిలో సరికొత్త టెక్నాలజీని వినియోగించుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితులకు తగినట్లుగా విజన్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

జవాబుదారీ సమీక్షలు

నియోజకవర్గాల యాక్షన్ ప్లాన్ అమలుపై ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో జరిగే సమీక్షలు మొక్కుబడిగా కాకుండా, ప్రజలకు పూర్తిగా జవాబుదారీగా ఉండేలా నిర్వహించాలని సూచించారు. లబ్ధిదారులకు కేవలం నగదు సాయం అందించడమే కాకుండా, వారిని ఆర్థికంగా నిలబెట్టి సాధికారత వైపు నడిపించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రజాప్రతినిధులదేనని పేర్కొన్నారు.

ఆర్థిక సాధికారత

పీ4 ప్రాజెక్టు ద్వారా సమాజంలోని పేదలకు అవసరమైన సంపూర్ణ చేయూత అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. పేదరిక నిర్మూలనకు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ ప్రతి పేద కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గంలో తలసరి ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని, అనుమతులు పొందుతున్న పరిశ్రమలు క్షేత్రస్థాయిలో గ్రౌండ్ అయ్యేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సహకరించాలని ఆదేశించారు. ఉద్యోగుల సామర్థ్యం పెంచేందుకు ఇప్పటికే 1.50 కోట్ల ఆన్‌లైన్ కోర్సులు పూర్తి చేసినట్లు తెలిపారు.

విద్యా, వైద్య సంస్కరణలు

పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్య, వైద్యం భారం కాకూడదనే ఉద్దేశంతో సంజీవని, తల్లికి వందనం వంటి వినూత్న పథకాలను తీసుకొచ్చామని ముఖ్యమంత్రి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా ప్రమాణాలు పెంచడం వల్ల అదనంగా లక్ష మంది విద్యార్థులు చేరారని, ఇది పేదలపై ఆర్థిక భారాన్ని తగ్గించిందని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సాంప్రదాయ ధోరణి వీడి సరికొత్త ఆలోచనలతో ప్రజా సమస్యలకు మెరుగైన పరిష్కారాలు చూపాలని కోరారు.

ప్రజా భాగస్వామ్యం

పాలనా యంత్రాంగంలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం అత్యంత కీలకమని, అన్ని స్థాయిల్లో పొలిటికల్ గవర్నెన్స్ సమర్థవంతంగా అమలవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయాల్లో ప్రజలను భాగస్వాములను చేసినప్పుడే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని, భోగాపురం ఎయిర్‌పోర్టు సహా మెగా డీఎస్సీ నిర్వహణే ఇందుకు నిదర్శనమని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్, ఉన్నతాధికారులు పీయూష్ కుమార్, వీఆర్ అలపర్తి పాల్గొన్నారు.

## చెత్త రహిత మున్సిపాలిటీలే లక్ష్యం:

మొదటి పేజీ తరువాయి

**వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు**

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న 6 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ద్వారా ఏ రోజు చెత్తను ఆ రోజే విద్యుత్‌గా మారుస్తామని మంత్రి వివరించారు. ఈ ప్లాంట్లు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చే వరకు ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లను వేగవంతంగా నెలకొల్పుతున్నామని స్పష్టం చేశారు.



**శాశ్వత పరిష్కారం**

ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్ల పనులను వేగవంతం చేసి అక్టోబర్ 2 నాటికి వ్యర్థాలను అక్కడికే తరలించాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి ఏపీని డంపింగ్ యార్డ్ రహిత మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ సమీక్షలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ సునీల్ కుమార్ రెడ్డి, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**---మహిళా ప్రయాణికులతో ఆత్మీయంగా ముచ్చటించిన మంత్రి..**
**--- రాఖీలు కట్టిన మహిళా ప్రయాణికులు**

జన సముద్రం న్యూస్ కోహెడ ఆగస్టు 28
( కోహెడ ప్రసాదరావు)



రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రానికి వెళ్తున్న క్రమంలో పందిల్ల నుంచి హుస్నాబాద్ బస్‌స్టేషన్ వరకు సాధారణ ప్రయాణికులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు.

ఈ సందర్భంగా బస్సులోని మహిళా ప్రయాణికులు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రాఖీలు కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు. మహిళా ప్రయాణికులు రాఖీలు కట్టడంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ప్రయాణికులను ఆత్మీయంగా పలకరిస్తూ వారి ప్రయాణ అనుభవాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.పండుగ రోజున విధులు నిర్వహిస్తున్న డ్రైవర్, కండక్టర్లకు అభినందనలు

రాఖీ పౌర్ణమి వంటి పండుగ రోజుల్లో కూడా ప్రజలు తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరేందుకు నిరంతరం సేవలందిస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ రోజుల్లో కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజల కోసం సేవలందిస్తున్న ఆర్టీసీ సిబ్బంది సేవలను అభినందించారు.

మహిళలకు ఉచిత ప్రయాణం.. ఇప్పటివరకు రూ.12 వేల కోట్ల విలువైన సేవలు

ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో మహిళలు సుమారు రూ.12 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని ఉచితంగా పొందారని పేర్కొన్నారు.

మహాలక్ష్మి పథకం అమలుతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ గణనీయంగా పెరిగిందని, పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా దాదాపు 5 వేల ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని మంత్రి వెల్లడించారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం

ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళు_న్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర పథకాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.

ముఖ్యంగా మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారి ఆర్థిక సాధికారత, కుటుంబ ఆర్థిక అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల సంక్షేమం, సాధికారతకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి ప్రతి కుటుంబంలో సంతోషాన్ని, ఐక్యతను నింపాలని మంత్రి ఆకాంక్షించారు.

# ఘనంగా విహెచ్‌పీఎస్ ఆవిర్భావ వేడుకలు

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు28





మల్కాజిగిరి వికలాంగులకు ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ డిమాండ్ చేశారు.

వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్‌పీఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి చౌరస్తాలో విహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్ మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎం.జె.ఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, వినయ్ మాదిగ మాట్లాడుతూ.. వికలాంగుల హక్కుల కోసం మందకృష్ణ మాదిగ 19 ఏళ్ల క్రితం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉద్యమాన్ని నిర్మించారని తెలిపారు. ఆ ఉద్యమం ద్వారా వికలాంగులకు అనేక హక్కులు, ప్రయోజనాలు సాధించామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్‌ను పెంచి అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చట్టసభలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్న విధంగానే వికలాంగులకు కూడా వారి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. వికలాంగులకు దక్కాల్సిన హక్కులు, వాటా సాధించే వరకు భవిష్యత్తులోనూ ఉద్యమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ కుమార్, బి. రజిత, ఎం. వెంకటేష్, బి. నరసింహ, ఈశ్వరయ్య, అజీరా బేగం, సూరజ్, ప్రకాష్, ఎస్. కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం ప్రాంతాన్ని భారత్ ఫ్యూచర్ సిటీలో కలపాలి

**●విలీనం కాని గ్రామాలను చేర్చాలని జేఏసీ డిమాండ్**
**●ఈ నెల 31, సెప్టెంబర్ 1న రిలే నిరాహార దీక్షలు**

మహేశ్వరం, ఆగస్టు 28:



రంగారెడ్డి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేయనున్న భారత్ ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో భాగస్వామ్యం చేయాలని ఫ్యూచర్ సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు మహేశ్వరంలో శుక్రవారం జేఏసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో మహేశ్వరం, కందుకూరు మండలాలకు చెందిన కొన్ని గ్రామాలు ఇప్పటికే విలీనమయ్యాయని జేఏసీ నాయకులు తెలిపారు. మిగిలిన గ్రామాలను కూడా ఫ్యూచర్ సిటీలో చేర్చాలని కోరుతూ ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు ఏకగ్రీవ తీర్మానాలు చేసి ఎంపీడీవోతో పాటు జేఏసీకి అందజేయాలని సూచించారు.ఈ అంశంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జ్, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు.జేఏసీ ఛైర్మన్ వత్తుల రఘుపతి మాట్లాడుతూ.. సుమారు 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఐటీ, ఏఐ, డేటా సెంటర్లు, లైఫ్ సైన్సెస్, విద్య, వైద్యం, తయారీ రంగాల్లో భారీ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన జరగడం పెట్టుబడుల ఆకర్షణకు నిదర్శనమన్నారు. ఫ్యూచర్ సిటీలో పరిశ్రమలు, సంస్థలు ఏర్పాటైతే స్థానిక యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంతో అనుసంధానించే రహదారులు అభివృద్ధి కానుండటంతో మహేశ్వరం రవాణాపరంగా కీలక ప్రాంతంగా మారుతుందని తెలిపారు. బుల్లెట్ ట్రైన్, మెట్రో, రతన్ టాటా 300 ఫిట్ రేడియల్ రోడ్లు, మల్టీమోడల్ రవాణా వ్యవస్థలు అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతానికి మరింత ప్రాధాన్యం పెరుగుతుందన్నారు.కొత్త పరిశ్రమలు, కార్యాలయాలు, వాణిజ్య సంస్థలు, రహదారుల అభివృద్ధితో రియల్ ఎస్టేట్, నిర్మాణం, రవాణా, హోటళ్లు, చిన్న వ్యాపారాలు, సేవా రంగాలు విస్తరించే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షుడు కర్నాటి మనోహర్ మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందితే మహేశ్వరం ప్రాంతానికి భారీగా ప్రయోజనం చేకూరుతుందని, భవిష్యత్ తరాలకు మెరుగైన నగరాన్ని అందించేందుకు ప్రతి గ్రామ పంచాయతీ ముందుకు రావాలని ఆయన కోరారు.ఫ్యూచర్ సిటీలో విలీనం కోసం తీర్మానం చేయని గ్రామాల సర్పంచ్‌ల తీరుకు నిరసనగా ఈ నెల 31, సెప్టెంబర్ 1న మహేశ్వరం లోని ప్రభుత్వ కార్యాలయాల ముందు రిలే నిరాహార దీక్షలు చేపడతామని జేఏసీ నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వట్టేలా మల్లేష్ యాదవ్, రాష్ట్ర బీజేపీ నాయకుడు కడారి జంగయ్య, సీపీఐ నాయకుడు దత్తునాయక్, బీజేపీ మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాకిశ్వర్ ముదిరాజ్, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్, జేఏసీ సలహాదారు కె. జగన్‌రెడ్డి, గోటికె రవీందర్‌రెడ్డి, నర్సింహా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన గోపాల్‌పూర్ హైస్కూల్ 1987--88 బ్యాచ్ పూర్వ విద్యార్థులు



ఎల్కతుర్తి, ఆగస్టు 28(జనసముద్రం)

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని గోపాల్‌పూర్ హైస్కూల్‌లో 1987--88 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన పూర్వ విద్యార్థులు రాఖీ పౌర్ణమి సందర్భంగా తమ తోటి సోదరీమణులు, సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ పర్వదినం ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, ఐక్యత, సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు.తమతో కలిసి చదువుకున్న క్లాస్‌మేట్స్ ప్రస్తుతం ఎక్కడ ఉన్నప్పటికీ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.పాఠశాల రోజుల్లో కలిసి గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, ఎన్నో సంవత్సరాలు గడిచినా తమ మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధం చిరస్థాయిగా కొనసాగాలని ఆకాంక్షించారు. తమ బ్యాచ్‌కు చెందిన ప్రతి ఒక్కరి కుటుంబంలో సంతోషం, శాంతి, ఐక్యత వెల్లివిరియాలని కోరుతూ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎల్కతుర్తి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**●అక్కాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి**

ఎల్కతుర్తి, ఆగస్టు 28(జనసముద్రం)



అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయ అనుబంధం, పరస్పర విశ్వాసానికి ప్రతీకగా జరుపుకునే పవిత్రమైన రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా ఎల్కతుర్తి మండలంలోని అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ములకు ఎల్కతుర్తి మండల ప్రెస్ క్లబ్, విలేకరుల తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా సోదరీమణులు తమ సోదరులకు ప్రేమతో రాఖీ కట్టి వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను ఆకాంక్షించడం ఆనవాయితీగా వస్తోందని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. సోదరులు తమ అక్కాచెల్లెళ్లకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇవ్వడం, వారి పట్ల ప్రేమాభిమానాలను చాటుకోవడం ఈ పండుగ ప్రత్యేకత అన్నారు.రాఖీ పౌర్ణమి కేవలం రాఖీ కట్టుకునే పండుగ మాత్రమే కాదని, కుటుంబ బంధాలు, ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవం, విశ్వాసానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన కుటుంబ పండుగ అని తెలిపారు. ఆధునిక జీవన విధానంలో బంధాలు, ఆత్మీయతలు కొంత దూరమవుతున్న నేపథ్యంలో ఇటువంటి పండుగలు కుటుంబ సభ్యులను ఒకచోట చేర్చి బంధాలను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు.ఈ పండుగ ప్రతి ఒక్కరిలో ప్రేమ, ఐక్యత, పరస్పర గౌరవం, కుటుంబ విలువలను పెంపొందించాలని ఆకాంక్షించారు. ఎల్కతుర్తి మండలంలోని ప్రతి కుటుంబంలో రాఖీ పౌర్ణమి ఆనందం, శాంతి, సుఖసంతోషాలను నింపాలని, అన్నాచెల్లెళ్ల అనుబంధం కలకాలం కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి, గౌరవ అధ్యక్షులు కందుకూరి రాజన్న, ఉపాధ్యక్షులు చిర్ర ఉదయచందర్, రామోజు సతీష్‌చారి, ప్రధాన కార్యదర్శి సిద్ధాంతి నిరంజన్, కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్, జూపాక శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులు నల్ల రాజిరెడ్డి, బొంకూరి వంశీ, కర్రె తిరుపతి, కార్యవర్గ సభ్యులు బెజ్జంకి నరేష్, ఎర్రోళ్ల రాజబాబు, అడ్డూరి అనిల్, అంబాల ప్రవీణ్, క్లబ్ సభ్యులు ఎర్రోళ్ల సతీష్, చిలుముల ప్రమోద్, కుందుర్తి సదానందం, అడ్డూరి శ్రీకాంత్, సుద్దాల జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.మండలంలోని ప్రతి అక్కాచెల్లెమ్మకు, అన్నదమ్ములకు, వారి కుటుంబ సభ్యులందరికీ ఎల్కతుర్తి మండల ప్రెస్ క్లబ్ మరియు ప్రెస్ క్లబ్ విలేకరుల తరఫున రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి గారి సహకారంతో హుజూర్నగర్ పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయిస్తాము??



మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ తో కలిసి 5వ వార్డులో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన, కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ జనసముద్రం న్యూస్ ఆగస్టు 29 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి హుజూర్నగర్ పట్టణశీ లోని ఐదో వార్డులో ఇటీవల రాష్ట్ర ఇరిగేషన్ మరియు సివిల్ సప్లై శాఖ మాత్యులు శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి గారు మంజూరు చేసిన ఐదు లక్షల సిసి రోడ్డు పనులను నేడు ప్రారంభించినారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గం రాష్ట్రంలోనే అభివృద్ధి పథంలో ముందుండే నియోజకవర్గంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి బాటలు వేసిన ఉత్తంకుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో కౌన్సిలర్ ఎరగాని సుష్మా మురళి, ఫ్లోర్ లీడరు కోతి సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు కోడి మల్లయ్య, చెన్నగాని సైదులు, పు లిచింతల వెంకటరెడ్డి, నాగరాజు, శీలం శ్రీనివాస్, నాయకులు చిట్యాల అమర్నాథరెడ్డి, పాస్టర్ దేవిడ్ రాజు, చింతకాయల రాము,బెల్లంకొండ గురవయ్య, మద్దం నాగేందర్, శీలం సహదేవ, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు,

# బూరుగడ్డ గ్రామంలో ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

జన సముద్రం న్యూస్ ఆగస్టు 29 సూర్యాపేట జిల్లా
హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి.



కాకతీయుల కాలంనాటి పురాతన ముత్యాలమ్మ తల్లి (ఊరు ముత్యాలమ్మ) పురాతన గుడి కొంత శిథిలావస్థకు చేరగా నూతన గుడి నిర్మాణం. ప్రతిష్ట కార్యక్రమాలు గత మూడు రోజులుగా గ్రామ ప్రజల సహకారాలతో పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకొని నేడు విగ్రహాలను ప్రతిష్ట చేయడం జరిగినది మొదటగా ముత్యాలమ్మ తల్లి విగ్రహం పోతురాజు విగ్రహం జంట నాగుల విగ్రహాలను పండితులు ప్రతిష్ట గావించినారు, ముదుంబై హరీష్ కుమార్ ఆచార్యులు గారి నేతృత్వంలో రాజశేఖర్ చారి మరియు వారి బృందం యజ్ఞ కార్యక్రమాలను పూర్తి చేసి నేడు ప్రతిష్టను పూర్తి చేసినారు, గ్రామస్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని నవధాన్యాలు కొబ్బరికాయలతో అమ్మవారిని దర్శించుకున్నారు, అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని, స్థానిక సర్పంచ్ ఎరగాని రాధా నాగరాజులతో కలిసి రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ లు ప్రారంభించినారు, కార్యక్రమంలో కారింగుల సముద్ర, మాజీ సర్పంచ్ షేక్ సలీమా, మాజీ దేవాలయ చైర్మన్ఎరగాని గురవయ్య, షేక్ అలీ, బత్తిని వెంకన్న,మండ ఉపేందర్, ఎరగని మట్టపల్లి, ఎరగని గురవయ్య,ఉపేందర్, బెల్లంకొండ మట్టపల్లి, శేఖర్, సోమ గాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు,

# టీవీ9 రిపోర్టర్ అనిల్ రెడ్డి సతీమణి సరళ గారికి శ్రద్ధాంజలి ఘటించినఎమ్మెల్యే



**డా,, తెల్లం వెంకట్రావు.**

జనసముద్రం న్యూస్ ఆగస్ట్ 28 బ్యూరో చీఫ్ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా

టీవీ9 రిపోర్టర్ సీనియర్ జర్నలిస్ట్ అనిల్ రెడ్డి సతీమణి శ్రీమతి సరళ ఆకస్మికంగా మృతి చెందడం పట్ల భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు సంతాపం వ్యక్తం చేశారు. వారి ఇంటి వద్దకు వెళ్లి పార్థివ దేహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రిపోర్టర్ అనిల్ రెడ్డికి ధైర్యం చెప్పి సానుభూతి వ్యక్తం చేశారు. శ్రీమతి సర ళకు ఆత్మ శాంతి కలిగించాలని భగవంతుని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ,

# ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి,

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 28, 2026:**

ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తూ, వారి అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాసిపేట మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించారు. మల్కేపల్లి ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులు, వంటశాల, విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించి బోధన, తరగతుల నిర్వహణ, వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన స్థాయికి అనుగుణంగా బోధన అందించాలని, వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, విద్యార్థులకు



మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని సోనాపూర్ గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ విచారణలను పరిశీలించి ప్రక్రియకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామంలో బెల్లంపల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో, నాబార్డ్, సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్ సహకారంతో నిర్వహిస్తున్న పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడం, అగ్రో ఫారెస్ట్రీ ప్రాజెక్టులో భాగంగా కోలాం గిరిజన కుటుంబాలకు మామిడి, ఉసిరి, పనస, జామ, బొప్పాయి తదితర పండ్ల మొక్కలను ఉచితంగా అందజేశారు. ప్రతి కుటుంబం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, మొక్కలను పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు



కుటుంబాలకు పౌష్టికాహారం, భవిష్యత్తులో అదనపు ఆదాయం లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామస్థులతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షించి పనులు వేగవంతం చేయాలని, గిరిజన ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి అనిత, తహసీల్దార్ సునీల్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, మండల పంచాయతీ అధికారి సఫ్దర్ అలీ, మండల విద్యాధికారి, ఎఫ్‌పిసి ఛైర్మన్ ఎంబడి కిషన్, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్, సర్పంచ్‌లు, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిరంతరాయంగా త్రాగునీటిని అందించాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 28, 2026:**

ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో అమృత్ 2.0 పథకం క్రింద కొనసాగుతున్న నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజలకు ప్రతినిత్యం నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంక్ నిర్మాణం, పైప్ లైన్ల పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ, ఆసుపత్రిలోని పనులను పరిశీలించి వేగవంతం చేయాలని తెలిపారు. మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదుల పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తరగతి గదులు, వంటశాలను పరిశీలించి వంట సిబ్బంది ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ, రీ సర్వే నిర్వహణ తీరును పరిశీలించారు. ఎస్ ఐ ఆర్ నోటీసుల జారీ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. భూముల రీ సర్వే లో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ, అటవీ భూములు, గ్రామాల హద్దుల నిర్ధారణ సమర్ధవంతంగా చేపట్టాలని, రెవెన్యూ రికార్డులను సక్రమంగా సిద్ధం చేసి అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అనంతరం కోటపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి ఎస్ ఐ ఆర్, భూముల రీ సర్వే ప్రక్రియ నిర్వహణపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, భూముల రీ సర్వే నిర్వహణలో అధికారులు నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని, సర్వే ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ పూర్ణిమ వేడుకలు

- అన్నలకు రాఖీ కట్టేందుకు వెళ్లిన చెల్లెళ్లు
- సామూహిక యజ్ఞోపవీత ధారణలు

**జన సముద్రం న్యూస్ కోహెడ ఆగస్టు 28:**
**(కోహెడ ప్రసాదరావు)**

రాఖీ పౌర్ణమి వేడుకలు శుక్రవారం ఘనంగాను జరిగాయి. శ్రవణ మాసంలో ముఖ్యమైన పండుగలలో ఒకటిగా ప్రసిద్ధి పొందిన శ్రావణ పౌర్ణమి జంధ్యాల పౌర్ణమి గా పిలువబడే ఈ రోజున పట్టణాల్లోనూ, పల్లెల్లోనూ పండుగ వాతావరణం కనిపించింది. తమ అన్నదమ్ములకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపేందుకు సోదరీమణులు ఉదయాన్నే బయలుదేరి వెళ్లారు. ద్విచక్రవాహనంపై కొందరు అలాగే కార్లలో



మరికొందరు, బస్సులు ఇతరత్రా రవాణా సదుపాయాలతో ఉదయాన్నే సోదరీమణులు తమ అన్న తమ్ముళ్లు ఉండే ప్రాంతాలకు బయలుదేరి సాయంత్రం కల్లా తిరుగు ముఖం పట్టారు. ప్రేమతో రాఖీ కట్టి ఆనందాన్ని ఆప్యాయతను పంచి శుభాకాంక్షలు అందజేశారు. సోదర సోదరీమణులకు ప్రేమానురాగాలకు ఆప్యాయతలకు గుర్తుగా నిలిచే ఈ పండుగ రోజున రాఖీలు కట్టడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. రాఖీ పర్వదినాన్ని పరుచుకొని రాఖీలు కట్టేందుకు వెళుతున్న వారితో రహదారులు కిక్కిరిసిపోయాయి. అలాగే శ్రావణ పౌర్ణిమ రోజునే జంధ్యాల పౌర్ణమి వేడుకలను జరుపుకోవడం సంప్రదాయంగా వస్తున్న పరంపరలో భాగంగా పలువురు యజ్ఞాపవీత ధారణ కార్యక్రమాల్ని నిర్వహించకున్నారు. బ్రాహ్మణులు, వైష్ణవులు పద్మశాలీలు, విశ్వబ్రాహ్మణులు తదితర వర్గాలకు చెందిన పలువురు తమ సంప్రదాయాన్ని సారంగా వస్తున్న యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాల్ని సంప్రదాయబద్ధంగా ఆలయాల్లో సామూహికంగా చేపట్టారు. అలాగే ఈ సంవత్సరం ఉపనయనము చేసుకున్న బ్రాహ్మణ వటవులకు ఉపాకర్మ కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే శ్రావణమాసంలో పౌర్ణమితో కూడిన శుక్రవారం కావడం మూలంగా పలువురు ముత్తయిదువలు వరలక్ష్మీ వ్రతాన్ని సహితం నోము కన్నారు.మొత్తం మీద శ్రావణ పౌర్ణమి పండుగ వేడుకలతో ఆధ్యాత్మిక తో పాటు పండుగ వాతావరణం నిండుగా కనిపించింది.

# హాస్టల్ భవనాలను తమకు అప్పజెప్పాలంటూ పాలిటెక్నిక్ విద్యార్థుల ధర్నా

- తుమ్మల లవకుమార్ AISP రాష్ట్ర అధ్యక్షులు

**రాయచోటి,జనసముద్రం న్యూస్ 28 ఆగస్టు 2026**

రాయచోటిలో జిల్లా పోలీసు కార్యాలయానికి తాత్కాలికంగా స్వాధీనం చేసుకున్న తమ హాస్టల్ భవనాలను తిరిగి తమకు అప్పగించాలని రాయచోటి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు కళాశాల గేటు వద్ద శుక్రవారం ధర్నా చేశారు. అఖిలభారత స్టూడెంట్స్ పవర్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల లవకుమార్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది పాలిటెక్నిక్ విద్యార్థులు శుక్రవారం ఉదయం తరగతులు బహిష్కరించి కళాశాల గేటు వద్ద ప్లకార్డ్స్ ధరించి తమ హాస్టల్ చెప్పాలని నినాదాలు చేసి ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా లవ కుమార్ మాట్లాడుతూ 2022 లో అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని ప్రకటించిన సందర్భంలో ఎస్పీ కార్యాలయం కోసం పాలిటెక్నిక్ విద్యార్థుల హాస్టల్ భవనాలను తాత్కాలికంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదని అన్నారు. జిల్లా కేంద్రంలో రాయచోటి నుండి



మదనపల్లి తరలిన తర్వాత ఎస్పీ ఆఫీసు జిల్లా కార్యాలయం అన్నీ కూడా మదనపల్లెకు తరలిపోయాయని ఇప్పుడైనా తమ హాస్టల్ భవనాలు తమకు అప్పజెప్పాలని విద్యార్థుల నినాదాలు చేశారు.రాయచోటి పట్టణం నందు గల పాలిటెక్నిక్ కళాశాలలో ప్రస్తుతం 250 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి హాస్టల్ వసతి లేదని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఆ కళాశాల హాస్టల్ భవనాలను హాస్టల్ భవనం నిర్మించిన తర్వాత పాలిటెక్నిక్ విద్యార్థులు వివిధ జిల్లాల నుండి వందలాదిమంది విద్యార్థులు ఆ కళాశాలలో చదువుకుంటూ వసతిగృహంలో ఉండేవారని భోజనం మరియు ఇతర మౌలిక సౌకర్యాలు ఆ విద్యార్థులకు ఉండేవని అన్నారు.

అయితే హాస్టల్ భవనమును ఎస్పీ గారి కార్యాలయానికి ఇచ్చిన తర్వాత కళాశాల విద్యార్థులు పట్టణంలో ఉన్నటువంటి బిసి ఎస్సి హాస్టల్స్ లో ఉంటూ 6 కిలోమీటర్ల మేర బస్సులలో ఆటోలలో ప్రయాణం చేసి ఉదయం టిఫిన్ చేసి మధ్యాహ్నం తిరిగి హాస్టల్ కు వెళ్లి తిని రావడానికి వీలు లేక ఉదయం చేసిన భోజనాన్నే తీసుకొని వచ్చి మధ్యాహ్నం తిని తిరిగి మళ్ళీ హాస్టల్స్ కి వెళ్లే పరిస్థితి వారికి నెలకొని ఉందని వారు మండిపడ్డారు.అంతేకాకుండా ప్రభుత్వ హాస్టల్స్ లో సీట్లు దొరకక ప్రైవేట్ హాస్టల్స్ లో నాలుగు వేల నుండి 5వేల రూపాయల వరకు డబ్బులు కట్టి వారు ఉండాల్సినటువంటి పరిస్థితి నెలకొని ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఎస్పీ కార్యాలయ నిర్వహణకు తాత్కాలికంగా ఇచ్చినటువంటి పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థుల వసతృహ భవనమును తిరిగి ఆ కళాశాల విద్యార్థులకు అప్పజెప్పాలని తద్వారానే వివిధ జిల్లాల నుండి వచ్చి ఇక్కడ విద్యను అభ్యసించే పేద ,మధ్యతరగతి విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించిన వారు అవుతారని లేనిపక్షంలో విద్యార్థులకు అప్పజెప్పేవరకు అఖిల భారత విద్యార్థి పవర్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాష్ట్ర అధ్యక్షులు లవకుమార్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో 150 మంది పాలిటెక్నిక్ విద్యార్థులు మరియు ఏఐఎస్ పి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా 40వ నూలు పూర్ణిమ గాయత్రీ యజ్ఞోపవీత ధారణ





**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

ఆమనగల్ పట్టణ కేంద్రంలోని భక్త మార్కండేయ దేవస్థానంలో శుక్రవారం 40వ నూలు పూర్ణిమ గాయత్రీ యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ భక్త మార్కండేయ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి గాయత్రీ యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో 500కు పైగా మార్కులు సాధించిన పద్మశాలి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ గాయత్రీ యజ్ఞోపవీత ధారణ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్‌ను ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో గాజుల సత్యరాములు,అవ్వారి శివలింగం, అప్పం శ్రీను, ఎంగలి రఘు,దోర్నాల ఈశ్వరయ్య, చిలువేరు వాసు, తిరుపతయ్య, యాదగిరి, శ్రీను, రవీందర్, శ్రీధర్, మహేష్, దినేష్, రవి, నరేష్, యాదగిరి, పెద్దయ్య, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి





- ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకుల భారీ ర్యాలీ
- తహసీల్దార్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేసిన అధ్యాపకులు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 28;**

పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మాచర్ల పట్టణంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది బుధవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. రింగ్‌రోడ్డు లోని సెయింట్ జేవియర్ స్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇటీవల నల్గొండ జిల్లా మల్లేపల్లిలో ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్య, విశాఖపట్నంలో ఎల్‌కేజీ విద్యార్థి మృతి ఘటనలు పాఠశాలల భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మాచర్ల తహసీల్దార్ బందెల కిరణ్‌కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులకు సురక్షిత వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంఈఓ కోటేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించి సమస్యలను ప్రారంభ దశలోనే పరిష్కరించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శేషిరెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల బస్సుల ఫిట్‌నెస్, డ్రైవర్ల అర్హత, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు కె.వి. రమణ తోపాటు పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రవర్తనపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాల్స్ డి.శ్రీనివాస్, రామకృష్ణ శాస్త్రి, హనుమంతరావు, హరిణి, వెంకటరెడ్డి, దరియా హుస్సేన్, సిస్టర్ సుజాత, క్రాంతి కుమార్, జానీ, రాజు, హారిక తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ మాసం రాఖీ పౌర్ణిమ లిసందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు. తులసి దళాభిషేకం అమ్మ వారికి పూల అలంకరణలిఅమ్మ వారి నిజరూప దర్శనంలిఅమ్మ వారికి ముడుపు సమర్పణ





**జనసముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా: ఆగస్టు 28**

శ్రీ సూర్య ధన్వంతరి ధనలక్ష్మి సహిత దేవాలయంలో, చింత కుంట చెరువు దగ్గర, జగిత్యాల కుంకుమ పూజలు తులసి దళా భిషేకం అమ్మ వారి నిజ రూప దర్శనం పూల అలంకరణ.

జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి ధనలక్ష్మి సహిత దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శ్రావణ మాసం రాఖీ పౌర్ణమి లిశుక్రవారం పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, తులసి దళాభిషేకం లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. శ్రావణ మాసం సందర్భం గా .కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ముగ్గురిని ఎంపిక చేసి వారికి బహుమతులు యివ్వడం జరిగినది. అలాగే అమ్మ వారి శేష వస్త్రం మరియు అమ్మ వారి ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. తదనంతరం లిఅమ్మ వారికి ముడుపులు కట్టారు

ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి భారతాల సాగర్- గీత, మహిళా సభ్యులు వొడ్నాల లత, వడ్ల గట్ట స్వాతి, కావ్య శ్రీ, ప్రియాంక, సుశీల, గంగమ్మ, జమున, శోభ,

అర్చకులు శ్రీహరి

తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జూలకంటి కి రాఖీ కట్టిన శాంతి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 28;**

రాఖీ పౌర్ణమి సందర్భంగా మాచర్ల పట్టణ టీడీపీ మహిళా నాయకురాలు మాదినేటి శాంతి మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షునిగా యనమల గంగలప్ప ఎన్నిక

**జనసముద్రం న్యూస్ అమడగూరు 28/08/2026**

మండల కేంద్రంలోని ఆర్ డి టి భవనం ఆవరణంలో ని ఆగస్టు 28వ తేదీ ఉదయము ఎనిమిది గంటలకు శ్రీ సత్య సాయి జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి వైకాయిట్ బెనర్జీ మాదిగ శ్రీ సత్యసాయి జిల్లా పలక ఆంజనేయులు ఆధ్వర్యంలో
ఆమడగూరు మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులుగా యనమల గంగులప్ప
ఉపాధ్యక్షులు సప్పిడి పెద్ద నరసింహులు మండల కమిటీ 15 మంది సభ్యులు మండలంలోని 22 గ్రామాల మాదిగ పల్లెలు గ్రామ కమిటీలు సభ్యులు అందరి తీర్మానాలతో
ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది
ఈ సందర్భంగా
సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ బెనర్జీ శ్రీ సత్య సాయి జిల్లా ఈ సందర్భంగా హాజరైన అందరితో మాట్లాడుతూ
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి
అంటరానితనం వివక్షత రూపురేఖలు మార్చాలి దళితుల వాడల్లో సమ్మక్ష సమావేశాల నిర్వహించాలి మాదిగ పల్లెల గ్రామాలలో క్షేత్రస్థాయిలో సంవత్సరమాయేలు నిర్వహించి చైతన్యము తేవాల
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ నాయకులు మాన్యశ్రీ పద్మశ్రీ అవార్డు గ్రహీత
మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు
ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాలు నూతన కమిటీ ఏర్పాటు చేయాలని
పలు సూచనలు సలహాలు తెలియజేశారు



ఆమడగూరు మండలఎమ్మార్పీఎస్ కమిటీ యధావిధిగా కొనసాగిస్తూ
ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు
ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ జ్ బెనర్జీ పలక ఆంజనేయులు
హాజరైన మండలంలోని 22 గ్రామా కమిటీలు సభ్యులు అందరి ఆమోదం ప్రకారము ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు చేశాము
అమడగూరు మండలంలోని 22 గ్రామాల కమిటీలు చిన్నగానపల్లి
దూదరగుట్టపల్లి పూలికుంటపల్లి
జెకెపల్లి మహమ్మదాబాద్ ఐదు గ్రామాలలో నూతన ఎమ్మార్పీసీ దిమ్మెలు ఏర్పాటు చేశారు
17 గ్రామాలలో నూతన జన్మలు ఏర్పాటు చేయాలి తెలిపారు సెప్టెంబరు 9వ తేదీ జాతీయ నాయకులు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తారు మందాకృష్ణ ఆదేశాల మేరకు ఈ సమావేశానికి మండలం నుండి అందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారుఅనంతరం
శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ
మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవరణంలోని
వికలాంగుల ఆవిర్భావ దినోత్సవం పురవీధుల గుండా



ర్యాలీ ఘనంగా నిర్వహించారు
మానవహారం ఏర్పాటు చేశారు
చిలకలూరిపేట దళితులు యాక్సిడెంట్ జరిగింది
ఐదు నిమిషాలు మౌనం పాటించారు
శ్రీ సత్యసాయి జిల్లా: సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న ఎమ్మార్పీస్ ఎం ఎస్ పి నూతన కమిటీల జాతీయ సదస్సును విజయవంతం చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ బెనర్జీ పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మార్పీస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సదస్సుకు శ్రీ సత్య సాయి జిల్లాలో అన్ని నియోజకవర్గం నుంచి మండలాల మరియు వివిధ గ్రామాల నుంచి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.
28 న వికలాంగుల దినోత్సవం సందర్భంగా పెనుగొండ పట్టణంలో జరిగినవికలాంగుల ర్యాలీ లో నుంచి మన వికాంగుల సోదరులను అధిక సంఖ్యలో తరలించి ర్యాలీ ని విజయవంతం చేశారుకావున శ్రీ సత్యసాయి జిల్లా నుంచి ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పినాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారుసెప్టెంబర్ 9న వరంగల్‌లో జరిగే జాతీయ సదస్సును జయప్ర

# ఘనంగా ప్రారంభమైన సాయి శ్వాస స్పెషాలిటీ హాస్పిటల్.

**నెల్లూరు, ఆగస్టు 28, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు నగరంలోని విజయ మహల్ గేట్, ఆత్మకూర్ బస్టాండ్ సమీపంలో సాయి శ్వాస స్పెషాలిటీ హాస్పిటల్ ఘనంగా ప్రారంభమైంది. ఈ హాస్పిటల్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ హాస్పటల్ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ సునీల్ మాట్లాడుతూ రోగనిరోధక వ్యవస్థ హానిచేయని దానికి ప్రతిస్పందించినప్పుడు, అలెర్జీ ప్రతిచర్య కలగడాన్ని చర్మ అలెర్జీ అంటారు. పుప్పొడి, మొక్కలు, ఆహారం, కొన్ని మందులు మొదలైన వివిధ అలెర్జీ కారకాలు అలెర్జీలకు కారణం





కావచ్చు. దురద, గడ్డలు, ఎరుపుదనం, ఇతర చర్మ సమస్యలు సాధారణంగా కనిపిస్తాయి. కొన్నిసార్లు, వాటి కారణాన్ని సులభంగా గుర్తించడం సాధ్యం కాకపోవచ్చు. కొన్నిసార్లు, ఇది ఆటలమ్మ లేదా తట్టు వంటి వైద్యపరమైన పరిస్థితుల వల్ల కూడా కావచ్చు . అలెర్జీ నిపుణుడు అలెర్జీకి కారణాన్ని నిర్ధారించగలడు. అలెర్జీలకు చికిత్స చేయడానికి అనేక నివారణ పద్ధతులు, చికిత్సా ఎంపికలు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజ

# భక్తి భావానికి ప్రతీకగా శివాలయం.

- భూమిపూజ చేసిన మంత్రి మండిపల్లి

**రామాపురం జనసముద్రం న్యూస్ ఆగస్టు 28**





రామాపురం మండలం మన్నేరువాండ్లపల్లెలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న లశివాలయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజల చిరకాల ఆకాంక్షగా ఉన్న శివాలయం నిర్మాణం త్వరలో పూర్తై భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమంతో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారులి. ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న గ్రామస్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫాతిమాపురంలో పుచ్చకాయల వినోద్ రెడ్డి మృతదేహానికి నివాళులు

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఆగస్టు28**

చింతలపూడి నియోజకవర్గం, ఫాతిమాపురం అడ్డరోడ్డు: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు శ్రీ పుచ్చకాయల వినోద్ రెడ్డి మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. పుచ్చకాయల ప్రతీప్ రెడ్డి మాజీ మార్కెట్ యాడ్ నెంబరు ఆయన తండ్రి మాజీ వైఎస్ఆర్సిపి టౌన్ ప్రెసిడెంట్ వినోద్ రెడ్డి శుక్రవారం ఫాతిమాపురం అడ్డరోడ్డులోని ఆయన స్వగృహానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ శ్రీ కొయ్యే మోషేను రాజు, చింతలపూడి నియోజకవర్గ



వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ శ్రీ కంభం విజయ రాజు వినోద్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

అనంతరం శోకసంతప్త కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బొడ్డు వెంకటేశ్వరరావుతో పాటు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
ఏలూరు మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు, తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తా రెడ్డి చెన్నకేశవ రెడ్డి చిలుకూరు జానారెడ్డి చల్లా బత్తుల శీను తదితరులు కూడా హాజరై పుచ్చకాయల వినోద్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.





**రామాపురం జనసముద్రం న్యూస్ ఆగస్టు 28**

అన్నమయ్య జిల్లా రామాపురం మండలం మన్నేరు వాండ్ల పల్లిలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కిలి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి రమ్య రాయల్,మహిళలు ఆత్మీయంగా రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాటాడుతు సోదరీమణుల ప్రేమాభిమానాలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, అన్నా-చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ బంధం ఎల్లప్పుడూ ప్రేమ, ఆప్యాయతలతో మరింత బలపడాలని ఆకాంక్షించారురాఖీ పౌర్ణమి వేడుకలు ప్రేమానురాగాలు, ఆత్మీయతల నడుమ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మన్నేరు వాండ్లపల్లి అక్క చెల్లెమ్మలు పాల్గొన్నారు

# రాఖీ బంధంతో మంత్రి మండిపల్లికి కి ఆత్మీయ స్వాగతం

# చిరంజీవి సొంత ఊరు మొగల్తూరులో ముఖ్యమంత్రి పర్యటన

- సీఎం పర్యటనకు ఏర్పాట్లు ముమ్మరం
- హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించిన సీఎంఓ అధికారుల బృందం

**మొగల్తూరు ఆగస్టు 28 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 1న మొగల్తూరులో పర్యటించనున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. సీఎం పర్యటనలో



భాగంగా నిర్వహించనున్న కార్యక్రమాలకు సంబంధించి అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. మొగల్తూరు కుక్కల వారి తోట హైవే రోడ్డు వద్ద సీఎం హెలికాప్టర్ దిగేందుకు ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ ప్రాంతాన్ని సీఎంఓ అధికారుల బృందం పరిశీలించింది. పరిశీలించిన అనంతరం సీఎంఓ అధికారులు అంగీకారం తెలపడంతో హెలిప్యాడ్ పనులు ప్రారంభించారు. పాతకాలవ హైవే వై జంక్షన్ వద్ద ప్రజావేదిక, పెన్షన్ పంపిణీ కార్యక్రమాలు జరిగే



ప్రాంతాలను కూడా పరిశీలించి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేసారు. సీఎం పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రజలకు ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు దృష్టి సారిస్తున్నారు. పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి సొంత ఊరు మొగల్తూరు లో సీఎం పర్యటన నేపథ్యంలో చిరంజీవి అభిమానులు సైతం పాల్గొనే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.

# లక్కిరెడ్డిపల్లి మండలంలో టీడీపీలోకి భారీగా చేరికలు

- కాంట్రాక్టర్ హరినాధ రెడ్డి తో పాటు 100 కుటుంబాలు చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి మండిపల్లి

**లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ ఆగస్టు 28**

లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నిపాడు గ్రామం పర్వతరెడ్డిగారిపల్లెలో వైఎస్సార్‌సీపీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా ఉన్న ఎ 1కాంట్రాక్టర్ దిన్నిపాడు హరినాథ్ రెడ్డిలి వైఎస్సార్‌సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.
హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 100 కుటుంబాలకు పైగా టీడీపీ కండువాలు కప్పుకునిలి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లి కండువాలు కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో రోజురోజుకూ విశ్వాసం పెరుగుతోందని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరుతున్నారని తెలిపారు.
హరినాథ్ రెడ్డి టీడీపీలో చేరడం, ఆయనతో పాటు 100 కుటుంబాలు పార్టీ బాట పట్టడం రాయచోటి నియోజకవర్గంలో టీడీపీకి పెరుగుతున్న ప్రజా మద్దతుకు నిదర్శనమని మంత్రి



పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ సాదరంగా ఆహ్వానిస్తూ, వారికి పార్టీలో సముచిత గౌరవం కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మదన్మోహన్, మదన్ మోహన్ రెడ్డి, రమేష్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, ఉమాపతి రెడ్డి తదితర టీడీపీ నాయకులతో పాటు మండల నాయకులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యొనుముల కేశవరెడ్డి కి రాఖీ కట్టిన వేముల మంగమ్మ



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగస్టు 28;**

రాఖీ పౌర్ణమి సందర్భంగా మాచర్ల టీడీపీ సీనియర్ నాయకులు యొనుముల కేశవరెడ్డి కి మాచర్ల పట్టణ టీడీపీ మహిళా నాయకురాలు వేముల మంగమ్మ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వారతిప్పలో మట్టి తవ్వకాలపై మైనింగ్ అధికారుల తనిఖీలు

**మొగల్తూరు, ఆగస్టు 28 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు మండలం వారతిప్ప గ్రామంలో అక్రమ మైనింగ్ దందా జరుగుతోందని ఇటీవల పల్లవసేన రాష్ట్ర అధ్యక్షుడు కొల్లాటి బాబురావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి ఎస్.పీ.కే. మల్లేశ్వరరావు, జి. వెంకటేశ్వరరావుతో పాటు రెవెన్యూ సిబ్బంది గ్రామంలో మట్టి తవ్వకాలు, మట్టి నిల్వలపై పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్.పీ.కే.



మల్లేశ్వరరావు మాట్లాడుతూ మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు చేపట్టడం, అనుమతులు లేకుండా మట్టి నిల్వ చేయడం వంటివి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
రెవెన్యూ భూముల్లో ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు లేదా మట్టి నిల్వలు చేపట్టినా, బాధ్యులపై పోలీసుల సహకారంతో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనిఖీల్లో వీఆర్వో సుజాతతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్.జవహర్ కు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ విజ్ఞప్తి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, ఆగష్టు 28;**

పల్నాడు జిల్లాలోని ఎస్సీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని

పల్నాడు జిల్లా రివ్యూ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్ కు పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం లోని గుర్రం జాషువా మీటింగ్ హాల్ నందు జరిగిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ పల్నాడు జిల్లా రివ్యూ మీటింగ్ నందు పల్నాడు జిల్లా డీవీఎంసీ సభ్యులతో కలిసి ఆయనకు పలు సమస్యలతో కూడినందుకు పత్రాన్ని అందజేశారు. ఆ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ నూతన కమిటీ ఏర్పాటై 12 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు జిల్లా స్థాయి సమావేశాలు ఏర్పాటు చేయలేదని వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసి జిల్లాస్థాయి ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు





ఏర్పాటు చేయించాలా చూడాలని, దిష్టియ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలు జరిగేలా చూడాలని, ప్రతినెల చివరి రోజున ఎస్సీ, ఎస్టీ వాడల్లో పౌరుహక్కుల దినోత్సవం నిర్వహించి, భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కుల పై చట్టాలపై అవగాహన కల్పించేలా చూడాలని, ఎస్సీలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ పోరంబోకు, బంజర భూములకు డీకే పట్టాలు పంపిణీ చేసేలా చూడాలని, ఎస్సీ కాలనీలలోని ప్రజలకు మౌలిక వసతులను మంచినీటి సౌకర్యలను కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ కేసులలోని బాధితులకు రావలసిన నష్టపరిహారాన్ని సకాలంలో అందేలా చూడాలని, ఎస్సీలపై జజరుగుతున్న దాడులను, వేధింపులను అరికట్టాలని , గ్రామాలలో వివక్షపు

తావువు లేకుండా చట్టాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయించాలని, అలాగే ముటుకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ పదవిని జనాభా ప్రాతిపదికన ఈసారి జరగబోయే ఎన్నికలలో ఎస్సీ రిజర్వుడ్ అయ్యేలా చూడాలని పలు సమస్యలను ఆయన ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన సమస్యలపై సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారని ప్రసాద్ అన్నారు. అనంతరం డివిఎంసి సభ్యులంతా కలిసి బొకే అందజేసి, శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో

డి వీఎంసీ సభ్యులు దేగల నాగేశ్వరరావు, చింతపల్లి లాజర్ బాబు, కోట నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ములకల్లంక - బొబ్బిలంక వారధిని పూర్తి చేయాలని ఎంపీకి వినతి

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగష్టు 28/ జనసముద్రం న్యూస్ :**

ములకల్లంక - బొబ్బిలంక వారధి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి తమ రవాణా కష్టాలను తీర్చాలని గ్రామస్తులు కోరారు. శుక్రవారం రాజమహేంద్రవరంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు మరియు స్థానిక ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిని బీజేపీ నాయకులు ఏపీఆర్ చౌదరి, నీరుకొండ వీరన్నచౌదరి, మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మితో కలిసి ములకల్లంక గ్రామస్తులు కలిశారు. ఈ సందర్భంగా వంతెన పనులను త్వరగా పూర్తి చేయాలంటూ ఆమెకు వినతిపత్రం సమర్పించారు. వంతెన



పనులు సగం లోనే నిలిచిపోవడంతో గోదావరి వరద సమయంలో విద్యార్థులు, రైతులు, పాడిరైతులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పురందేశ్వరి సానుకూలంగా స్పందిస్తూ, వారధి పూర్తికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా ఎంపికైన పురందేశ్వరిని నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గూడపాటి జయరాం, పోలిన రామచంద్రం, వరప్రకాశ్, గోవిందరాజు, మాజీ సర్పంచ్ కంటిపూడి సత్యనారాయణ, పెండ్యాల సర్వారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమల సెక్టార్ సమావేశాన్ని సందర్శించిన ఆర్జేడీ సుజాత రాణి

**అంగన్‌వాడీ కేంద్రాలకు ఓవర్ హెడ్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని సూచన**

జంగారెడ్డిగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ద్వారకాతిరుమల మండలం ద్వారకాతిరుమల సెక్టార్ సమావేశాన్ని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఆర్జేడీ సుజాత రాణి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు గ్రేడింగ్ ఇవ్వాలని, సాక్ష్యం అంగన్‌వాడీ కేంద్రాలకు ఓవర్ హెడ్ ట్యాంకులు ఏర్పాటు చేసేందుకు సంబంధిత పంచాయతీల స్పెషల్ ఆఫీసర్లతో



**ద్వారకాతిరుమల సెక్టార్ సమావేశంలో మాట్లాడుతున్న ఆర్జేడీ సుజాత రాణి**

మాట్లాడాలని సూపర్‌వైజర్, సీడీపీఓలకు సూచించారు. అనంతరం ఆర్ఎల్ఎం మెసేజ్‌లను తల్లుల గ్రూపులకు పంపించి తప్పనిసరిగా పిల్లలకు నేర్పించాలని, ఐవీఆర్ఎస్ కాల్స్ వచ్చినప్పుడు ప్రభుత్వం అందిస్తున్న ఐసీడీఎస్ సేవల గురించి తల్లులకు అవగాహన కల్పించాలని, నవ చేతన యాప్‌లో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలందరినీ తల్లుల సమక్షంలో స్క్రీనింగ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ఈ. తులసి, సీడీపీఓ పి. బ్యూలా తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మంత్రి నాగేంద్ర రెండోసారి రాజీనామా

బెంగళూరు: కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. వాల్మీకి కుంభకోణ ఆరోపణలపై ఆ పార్టీ నేత బి. నాగేంద్ర తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. గతంలోనూ ఇవే ఆరోపణలపై ఆయన పదవి నుంచి తప్పుకొన్నారు. డీకే శివకుమార్ సీఎంగా బాధ్యతల చేపట్టిన తర్వాత మంత్రివర్గంలో చేరిన నాగేంద్ర.. విపక్షాల అవినీతి ఆరోపణల వేళ మరోసారి మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటిస్తూ మీడియా ముందు ఒకింత భావోద్వేగానికి గురయ్యారు.

ఇదీ నేపథ్యం: మహర్షి వాల్మీకి షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కార్పొరేషన్‌లో అకౌంట్స్ సూపరింటెండెంట్‌గా పనిచేసిన పి. చంద్రశేఖరన్ 2024 మే నెలలో ఆత్మహత్య చేసుకున్నారు. కార్పొరేషన్ నిధుల దుర్వినియోగం



జరిగిందని ఆరోపిస్తూ ఓ లేఖ రాశారు. కార్పొరేషన్ ఖాతా నుంచి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాకు రూ. 89.63 కోట్లు, అక్కడి నుంచి మరికొన్ని ఖాతాలకు ఆ నిధులు బదిలీ అయినట్లు విచారణలో తేలింది. దీంతో అప్పట్లో రాజకీయంగా దుమారం రేగింది. ఈ వివాదం సమయంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న నాగేంద్ర 2024 జూన్‌లో పదవికి రాజీనామా చేశారు. అయితే, తనపై వచ్చిన ఆరోపణలన్నీ రాజకీయ ప్రేరేపితమైనవని నాగేంద్ర పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సీఎంగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టాక రెండోసారి మంత్రివర్గంలో చేరారు. దీంతో ఆయన్ను తొలగించాలంటూ ప్రతిపక్షాలు మరోసారి రాజీనామా డిమాండ్‌ను తెరపైకి తీసుకొచ్చాయి. ఇటీవలి వర్షాకాల సమావేశాల సమయంలోనూ శాసనసభ లోపల, బయటా ఇదే అంశంపై భాజపా, జేడీఎస్ నిరసనలు తెలిపాయి. రాజకీయంగా ఒత్తిడి పెరగడంతో ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కలిసిన అనంతరం నాగేంద్ర తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు.

# జగిలి రాయుడు ని పరామర్శించిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగష్టు 28**

లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం ఈడిగ పల్లికి చెందిన టిడిపి కార్యకర్త జగిలి రాయుడు ప్రమాదవశాత్తు గాయపడి వైద్యం చేయించుకుని అనంతరం డాక్టర్ల సలహా మేరకు విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో వారి నివాసం వెళ్లి పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యనమల మదన్మోహన్

ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మురికి నాటి వెంకటరమణ, చిట్లూరు చలపతి, రమణ టిడిపి గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు

# రైస్ మిల్లుల్లో విజిలెన్స్ తనిఖీలు.. రూ.కోట్ల విలువైన ధాన్యం మాయం

ముథోల్: బాసర జిల్లా భైంసా, ముథోల్ మండలాల్లో శుక్రవారం పలు రైస్ మిల్లులో విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీంతో రూ.కోట్ల విలువైన ధాన్యానికి సంబంధించి అక్రమాలు వెలుగు చూశాయి. ముథోల్ మండలంలోని వర్తాల గ్రామంలోని నీలకంఠేశ్వర్ రైస్ మిల్లులో తనిఖీలు చేయగా.. 2022-23 సంవత్సరం రబీ కాలానికి సంబంధించి ప్రభుత్వం 4,224 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సీఎంఆర్ కోసం ఇవ్వగా, కేవలం 336 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే లెక్కతేలింది. మిగతా 3,888 మెట్రిక్ టన్నుల ధాన్యం మాయమైంది. లెక్కతేలని ధాన్యం విలువ సుమారు రూ. 8.70 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.



భైంసా మండలంలోని మాటేగా గ్రామంలో ఉన్న నీలకంఠ రైస్ మిల్లులో తనిఖీలు చేయగా అక్కడ 977 మెట్రిక్ టన్నుల ధాన్యం తేడా వచ్చింది. దీని విలువ సుమారు రూ. 2.19 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు.

భైంసా మండలంలోని దేగామ గ్రామంలో ఉన్న ఆదిత్య నారాయణ రైస్ మిల్‌కు పౌరసరఫరాల శాఖ 1,991 టన్నుల ధాన్యం ఇవ్వగా.. మిల్లులో ఒక్క బస్తా కూడా లేదు. మాయమైన ధాన్యం విలువ రూ. 4.86 కోట్లు ఉంటుందని అధికారులు అంచనాకు వచ్చారు. ఈ విజిలెన్స్ దాడిలో కరీంనగర్ విజిలెన్స్ డీఎస్పీ సీతారెడ్డి, తహసీల్దార్ దినేష్ చంద్ర, సీఐలు అనిల్ కుమార్, ప్రశాంత్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# యెనుముల కేశవరెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమం లో పాల్గొన్న మాచర్ల టీడీపీ మహిళా నాయకులు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 28;**





కడప లో జరిగిన మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమంలో మాచర్ల పట్టణానికి చెందిన టీడీపీ మహిళా నాయకులు పచ్చిపాల అనురాధ మరియు పలువురు పాల్గొని, అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఈ నెల 29న వింజమూరుకు రాక

**నెల్లూరు, ఆగష్టు 28 : జనసముద్రం జిల్లా ఇంచార్జ్.**

రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ ఈ నెల 29వ తేదీన వింజమూరులో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు.

ఆగష్టు 29వ తేదీ (శనివారం) ఉదయం 6.00 గంటలకు తాడేపల్లిలోని క్యాంపు నివాసం నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి, ఉదయం 10.00 గంటలకు వింజమూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు. అనంతరం వింజమూరు పరిధిలో స్థానిక ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

సాయంత్రం 4.00 గంటలకు వింజమూరు నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి, రాత్రి 8.30 గంటలకు నంద్యాలకు చేరుకుంటారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# చిలకలూరిపేట లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, ఆగష్టు 28;**




విజయవాడ నుంచి బయలుదేరిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు చిలకలూరిపేట పట్టణంలోని అడ్డరోడ్డు వద్ద బర్త్ డే సెలబ్రేషన్స్ ముగించుకొని వస్తున్న ఆటోను అర్ధరాత్రి ఢీకొన్న ప్రమాదం లో ఐదుగురు మరణించగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘోర ప్రమాద ఘటనపై అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి ప్రమాదాలు తిరిగి జరగకుండా చూడాలని, అందుకు అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలన్నారు. ప్రమాద స్పాట్ ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని శివారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నవులూరి శివారెడ్డి,

అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

# కారంపూడి లో ఘనంగా జరిగిన ముదిరాజ్ ల బోనాల పండుగ





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి, ఆగష్టు 28;**

ట్రాక్టర్ లో వినాయకుడిని కారంపూడి పుర వీధుల్లో ఊరేగించుకుంటూ , ఢీజే ఆర్కెస్ట్రా పాటలతో నృత్యాలు చేస్తూ వర్షాలు సమృద్ధిగా కురవాలని కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ ఆధ్వర్యంలో ముదిరాజ్ లు శుక్రవారం బోనాల పండుగను కోలాహలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సందడి చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించటం జరిగింది.

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కి వెల్లువెత్తిన రక్షాబంధన్ శుభాకాంక్షలు.





**నెల్లూరు, ఆగస్టు 28, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు రాంజీ నగర్‌లోని వైఎస్ఆర్సిపి సిటీ ఆఫీసులో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి  పలువురు మహిళా నేతలు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మహిళలు చంద్రశేఖర్ రెడ్డి గారి చేతికి రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు.

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను సోదరభావంతో ఘనంగా నిర్వహించారు.

అనంతరం చంద్రశేఖర్ రెడ్డి  ఆశీస్సులు అందుకున్న మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. తమకు చంద్రశేఖర్ రెడ్డి కేవలం ఒక రాజకీయ నాయకుడిలా కాకుండా, పిలిస్తే పలికే అన్నలా, తమకు అండగా నిలిచే సోదరుడిలా అండగా నిలవడం పట్ల మహిళా నేతలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎల్‌నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన





**పెద్దకందుకూరు, ఆగస్టు 28 (జన సముద్రం న్యూస్)**

పెద్దకందుకూరు, వీరభద్రపురం గ్రామాల్లో శుక్రవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎస్. మనోహర్ రైతులతో మాట్లాడి ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, పంటల సాగుపై అవగాహన కల్పించారు.

ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదుకాకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. తక్కువ నీటి లభ్యతలో సాగు చేసుకునే పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. సాంప్రదాయ పంటలైన వరి, మొక్కజొన్న, జొన్న, సజ్జలతో పోలిస్తే ఉద్యాన పంటలు రైతులకు మరింత లాభదాయకంగా ఉండే అవకాశం ఉందని వివరించారు.

అనంతరం పెద్దకందుకూరులో 'వెలిగొండ సిరులు అభివృద్ధికి రెక్కలు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలిగొండ ప్రాజెక్టు ప్రాధాన్యత, ప్రాజెక్టు ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలపై రైతులకు వివరించారు.

అనంతరం రైతులతో కలిసి పెద్దకందుకూరు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో విహెచ్‌ఎ రంగనాయకులు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## మున్సిపాలిటీ, జెడ్పీటీసీ స్థానాలను ఎస్సీ రిజర్వుడ్ కి కేటాయించాలని ఎస్సీ కమీషన్ ను కోరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, ఆగష్టు 28 :**

మాచర్ల పట్టణ మున్సిపాలిటీ, మాచర్ల జడ్పీటిసి స్థానాలను ఎస్సీ రిజర్వుడ్ కి కేటాయించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు మాచర్ల దానియల్, మాచర్ల రూబెన్, బొల్లెద్దుల మరియబాబు లు ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కొత్తపల్లి జవహర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన ఎస్సీ కమీషన్ ను కలిసి మాట్లాడుతూ.. 42 సంవత్సరాల క్రితం మాచర్ల పురపాలక సంఘంగా ఏర్పడినప్పటికీ నేటికీ మాచర్ల మున్సిపాలిటీని ఎస్సీ రిజర్వుడు చేయలేదని తెలిపారు. ఓపెన్ కేటగిరీలో ఎస్సీలకు అవకాశం దక్కనివ్వడం లేదని వాపోయారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో మాచర్ల మున్సిపాలిటీ మరియు మాచర్ల జడ్పీటీసి స్థానాలు ఎస్సీ రిజర్వేషన్ అయినప్పటికీ నాటి



నాయకులు రద్దు చేయించినట్లు పేర్కొన్నారు. మాచర్ల పట్టణంలో, మండలంలో ఎస్సీ జనాభా 25 శాతం ఉందని, జనాభా ప్రాతిపదికన ఈసారైనా తప్పకుండా మాచర్ల మున్సిపాలిటీ, జడ్పీటిసి స్థానాలకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని ఈ సందర్భంగా వినతి పత్రంలో కోరారు.

## చినవెంకన్న సేవలో అసిస్టెంట్ డైరెక్టర్ వీరభద్రరావు.




**ద్వారకాతిరుమల చినవెంకన్నను దర్శించుకున్న ఐ&పీఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ.ఎస్. వీరభద్రరావు.**

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 28**
**ద్వారకాతిరుమల ప్రతినిధి**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ఆంధ్రప్రదేశ్ సమాచార, పౌర సంబంధాల శాఖ (ఐ&పీఆర్) డైరెక్టరేట్ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ.ఎస్. వీరభద్రరావు శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం తీసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి దర్శనం ఎంతో ప్రశాంతంగా, అద్భుతంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరూ శ్రీవారి కృపతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని చినవెంకన్నను కోరుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన అసిస్టెంట్ డైరెక్టర్ కు స్థానిక సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

## పశువేముల గ్రామంలో జరిగిన విషాద ఘటన

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల రూరల్, ఆగష్టు 28;**



పల్నాడు జిల్లా మాచర్ల రూరల్, మండల పరిధిలోని పశువేముల గ్రామానికి చెందిన పోచిమళ్ళ ఏసోబు పొలం పనుల నిమిత్తం మోటర్ నీళ్లు రాకపోవడంతో సమీపంలోని పెద్ద కాలువలోకి దిగారు. అయితే ప్రమాదవశాత్తు అతను కాలువలో గల్లంతై, తిరిగి పైకి రాలేదు. వెంటనే సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు గజ ఈతగాళ్ల సహాయంతో కాలువలో గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఏసోబు ఆచూకీ లభించలేదు. ఏసోబు క్షేమంగా బయటపడాలని కోరుకుంటూ, గాలింపు చర్యలు త్వరగా ఫలించాలని ప్రార్థిస్తున్నట్లు,కుటుంబ సభ్యులకు, బంధువులకు ఈ కష్ట సమయంలో మనోధైర్యం కలగాలని కోరుకుంటున్నట్లు వెంకటకృష్ణ గౌడ్ తెలిపారు.

## ప్రజలకు సేవ చేయడంలో నాకు సంతృప్తి. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. బుచ్చిలో విపిఆర్ నేత్ర ప్రారంభంలో ఎంపీ ఎమ్మెల్యే

**నెల్లూరు, ఆగస్టు 28, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

బుచ్చిరెడ్డిపాలెం, ప్రజలకు సేవ చేయడంలో తనకు సంతృప్తి ఉంటుందని అందులో భాగంగానే విపిఆర్ నేత్ర ప్రారంభించామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని శాంతినగర్లో విపిఆర్ నేత్ర వాహనాన్ని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి ప్రాంతంలో విపిఆర్ అమృత ధార, వంటి కార్యక్రమాలు ప్రారంభించామని ఆ సమయంలో ఓ వ్యక్తి కార్యక్రమంలో తన మాటలు విని వేరే వైపు చూడడం గమనించి అతని వద్దకు వెళితే తనచూపు ఇబ్బందిగా ఉందని చెప్పడంతో గ్రామాలలో పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని విపిఆర్ నేత్రను



ప్రారంభించామన్నారు.

ఉదయగిరి నియోజకవర్గంలో ప్రారంభించిన విపిఆర్ నేత్ర జిల్లా మొత్తం వచ్చేందుకు ఆలస్యం అవ్వడంతో కోవూరు నియోజకవర్గంలో మరో వాహనాన్ని ప్రారంభించామన్నారు. ఇప్పటివరకు లక్షా పదివేల మందికి విపిఆర్ నేత్రా ద్వారా పరీక్షలు నిర్వహించడం సంతోషం అన్నారు.

అనంతరం వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ విపిఆర్ నేత్ర వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి డ్రీం ప్రాజెక్టు అని ఇలాంటి మహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్న వేమిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

కోవూరు నియోజకవర్గంలో నాలుగు మండలాలు పూర్తిచేసుకుని బుచ్చిరెడ్డిపాలెంలో విపిఆర్ నేత్ర బస్సు సేవలందిస్తుందన్నారు.

ప్రతి ఒక్కరు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర్లతీI సుప్రజామురళి, ఎరటపల్లి శివకుమార్ రెడ్డి, మోర్ల మురళి, సీఐ శివరామకృష్ణారెడ్డి,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించే అధికారులను నెల్లూరు ట్రంకు రోడ్డులో నిలబెడతా.

**- టిడిపికి మద్దతుగా పనిచేసే పోలీసులు కాకి చొక్కాలు విప్పి పసుపు చొక్కాలు వేసుకోవాలి.**
**- స్థానిక సంస్థల్లో అన్ని చోట్ల పోటీ చేస్తాం.**
**- ఈవీఎంలతో గెలిచిన కూటమికిబ్యాలెట్ లతో ప్రజలు బుద్ధి చెబుతారు.**
**- కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి.**

**నెల్లూరు, ఆగస్టు 28, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించి వైసీపీ అభ్యర్థులను బెదిరిస్తే  పార్టీ అధికారంలోకి వచ్చాక వారిని నెల్లూరు ట్రంకు రోడ్లో నిలబెడతానని వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి హెచ్చరించారు.  కోవూరు వైసీపీ కార్యాలయంలో



స్థానిక సంస్థల ఎన్నికలపై నాయకులతో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నిచోట్ల వైసిపి పోటీ చేస్తుందన్నారు కూటమి ప్రభుత్వంలో అన్యాయాలు అక్రమాలు వ్యతిరేకత ఉందన్నారు.

ఈవీఎంలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి బ్యాలెట్ లతో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. పోలీసులు అంటే తమకు గౌరవం ఉందని కానీ మండల స్థాయిలో కొంతమంది సిఐలు ఎస్ఐలు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని తీరు మార్చుకోకుంటే ప్రభుత్వం అధికారంలోకి వస్తే జగన్మోహన్ రెడ్డి చెప్పినట్టు సప్త సముద్రాలు అవతల ఉన్న పట్టుకొస్తామన్నారు. పోలీసులకు అభిమానం ఉంటే కాకి బట్టల విప్పేసి పసుపు బట్టలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, సర్వేపల్లి పరిశీలకులు, వీరి చలపతిరావు, వైయస్సార్సీపి మండల అధ్యక్షులు అత్తిపల్లి అనుప్ రెడ్డి, శివుని నరసింహులు, పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, జడ్పిటిసి కవరిగిరి శ్రీలత ప్రసాద్, చెర్లో సతీష్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 12 న జరిగే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీనివాస కళ్యాణ్

**జనసముద్రంన్యూస్, మాచర్ల టౌన్, ఆగష్టు28 ;**

పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలో సెప్టెంబర్ 12న జరిగే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని తమ విలువైన సమయం, డబ్బును ఆదా చేసుకోవాలని మాచర్ల కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు పరస్పర అంగీకారంతో కేసులను త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు.

ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కక్షిదారులు తమ కేసులకు సంబంధించిన పూర్తి వివరాలు, అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఇరుపక్షాలు పరస్పర అంగీకారంతో ముందుకు



వస్తే కేసులను సులభంగా పరిష్కరించుకోవచ్చునని అన్నారు. కోర్టుల్లో కేసులు సుదీర్ఘంగా కొనసాగడం వల్ల సమయం, ఖర్చు పెరుగుతొందని, లోక్ అదాలత్ ద్వారా వాటిని త్వరగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ మాట్లాడుతూ, ప్రామిసరీ నోట్లు, ఆస్తి వివాదాలు, స్థల వివాదాలు, భార్యాభర్తల మధ్య వివాదాలు తదితర వివిధ రకాల కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. కక్షిదారులు పరస్పరం చర్చించుకొని సానుకూల దృక్పథంతో ముందుకు రావడం ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చునని అన్నారు. లోక్ అదాలత్ ప్రయోజనాలపై ప్రతి కక్షిదారుడికి అవగాహన కల్పించేందుకు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా తదితర ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారంతో కక్షిదారులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఇరుపక్షాలకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు.

## సైబర్  నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ కృష్ణ, ఎస్సై సుధీర్.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఆగస్టు 28 ద్వారకాతిరుమల ప్రతినిధి**

ఎం.నాగులపల్లి హైస్కూల్లో శుక్రవారం విద్యార్థులకు పోలీసు అధికారుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి భీమడోలు సీఐ శ్రీకృష్ణ, ద్వారకాతిరుమల ఎస్ఐ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930




**ఎం.నాగులపల్లి హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న భీమడోలు సీఐ కృష్ణ, ద్వారకాతిరుమల ఎస్ఐ సుధీర్ బాబు.**

నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. అలాగే పిల్లల రక్షణ కోసం రూపొందించిన పోక్సో చట్టం, మహిళా భద్రత, నూతన చట్టాలపై వివరించారు. అత్యవసర సహాయం కోసం 1098, 112, 1972 హెల్ప్‌లైన్ నంబర్లను వివరించారు.

అనంతరం రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై తెలియజేస్తూ, విద్యార్థులు మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సూపర్ ఎల్ నినో నుంచి రైతులను కాపాడుకుంటాం.

**-గంగిరెడ్డిపల్లె చెరువులో పశుగ్రాసం సాగుకు సాయం..!**
**-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, ఆగష్టు 28 :**

ఏపీ లో కూటమి ప్రభుత్వం సిద్ధం చేస్తున్న ప్రత్యేక ప్రణాళికతో సూపర్ ఎల్ నినో కారణంగా ఏర్పడిన పరిస్థితుల నుంచి రైతులను కాపాడుకుంటామని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. శుక్రవారం వెల్దుర్తి మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లె చెరువులో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సామూహిక పశుగ్రాస పెంపకం



కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రారంభంకానున్న ఈ పథకాన్ని ఆయన ప్రారంభించారు. రెండెకరాల్లో గడ్డి సాగుకు సిద్ధంగా ఉన్న గడ్డి విత్తనాలను ట్రాక్టర్ ద్వారా వెదజల్లారు. పాడి పరిశ్రమ వృద్ధికి దోహదపడే ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గంగిరెడ్డిపల్లె గ్రామంలో పర్యటించి, స్థానిక సమస్యలపై గ్రామస్తులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మోహన్ రెడ్డి, వెల్దుర్తి మండల పశువైద్యాధికారి డాక్టర్ సరిత, మండాది పశువైద్యులు డాక్టర్ మల్లికార్జునరావు, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మధు, టీడీపీ నాయకులు జూలకంటి చిరంజీవిరెడ్డి, మందలపు రామకృష్ణ, వజ్రం నాయక్, శ్రీనివాసరెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తుంది : పులిమల రూబెన్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, ఆగష్టు 28;**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ చేస్తుందని ఆపార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆసక్తి ఉండి, నిజాయితీగా ప్రజలకు సేవ చేయాలని అనుకున్న వారు పల్నాడు జిల్లా పరిధిలోని 7 నియోజకవర్గాల్లో ఎవరైనా ఎక్కడి నుండైనా ఏ పదవికైనా ఆమ్ ఆద్మీ పార్టీ తరపున పోటీ చేయవచ్చని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు 9676720662 నెంబర్ను సంప్రదించవచ్చునని అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్నవారు తమకు తెలియపరిస్తే ఆయా జిల్లాల కన్వీనర్లు తో సంప్రదింపులు జరుపుతామని తెలిపారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఆమ్ ఆద్మీ పార్టీ ఏపీ లో పోటీ చేయనున్నట్లు కన్వీనర్ పులిమల రూబెన్ తెలియజేశారు.



**పులిమల రూబెన్,**
**ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్.**

# ఎమ్మెల్యే స్ఫూర్తితో గ్రామానికి సేవ - పంచాయతీకి 100 ఎల్ఈడి వీధి దీపాలు విరాళం

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 28**
**ద్వారకాతిరుమల ప్రతినిధి**


గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు యలమర్తి రామకోటేశ్వరరావు (రాంపండు) గ్రామ పంచాయతీకి రూ.50 వేల విలువ చేసే 100 ఎల్ఈడి వీధి దీపాలను విరాళంగా అందజేశారు. శుక్రవారం రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల టీడీపీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ చేతుల మీదుగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ కు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా లంకా సత్యనారాయణ మాట్లాడుతూ...ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చేస్తున్న సేవను స్ఫూర్తిగా తీసుకుని తమ గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చి వీధి దీపాలు అందజేసిన దాత రాంపండుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు అందరూ సంపూర్ణ మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తుంపాటి సుధీర్, నంగేడ్ల ధర్మరాజు, భీమడోలు రామకృష్ణ, నాదెళ్ల వెంకటేశ్వరరావు, వీరవల్లి అప్పారావు, పసల కొండయ్య, బొకినాల సుందరరావు తదితరులు పాల్గొన్నారు.



ఎం.నాగులపల్లి పంచాయతీకి ఎల్ఈడి దీపాలు అందజేస్తున్న లంకా సత్యనారాయణ, దాత రాంపండు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రజలను ఆదుకోవడంలో విఫలమయ్యాయి

## సెప్టెంబర్ 1న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : బి.శ్రీను నాయక్



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నరసరావుపేట, ఆగష్టు 28;**

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు గడుస్తున్నా గిరిజన ప్రజల జీవితాల్లో వెలుగులు లేవని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రజలను ఆర్థికంగా, సామాజికంగా, అన్ని విధాల ఆదుకోవాల్సింది పోయి మొండి చేయి చూపిస్తున్నారని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు. శుక్రవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి, జిల్లా అధికారులు సమీక్ష సమావేశాల్లో బిజీగా ఉండటం వలన టపా ద్వారా పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లాకు తమ వినతిని పంపించమని కోరడం జరిగింది. అనంతరం శ్రీను నాయక్ మాట్లాడుతూ.. గిరిజన సమాఖ్య రాష్ట్ర పిలుపులో భాగంగా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీలో భాగంగా కార్పొరేషన్ ద్వారా రెండు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని విఫలమైందని దుయ్యబట్టారు. గ్రామీణ, పట్టణాల్లో నివాసం ఉంటున్న వారికి నివేశన స్థలాలు మంజూరు చేస్తామని నేటికి దాని ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు. పల్నాడు ప్రజల జీవనాడి అయిన వరికిపూడి శెల ప్రాజెక్టు పనులు మొదలు పెట్టాలన్నారు. పైప్ లైన్ ద్వారా బొల్లాపల్లి మండల పరిధిలో ఉన్న గిరిజన ప్రజలకు నీరు అందించాలన్నారు. సాగు చేసుకుంటున్న అడవి భూమికి పట్టాలు మంజూరు చేసి, సాగు చేసుకునేందుకు మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బొల్లాపల్లి మండలంలోని గిరిజన తండాకు సాగునీరు, తాగునీరు లేకుండానే ఇబ్బంది ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కారం చేయాలన్నారు. మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండల పరిధిలోని గల సనిగండ్ల తండా గిరిజన ప్రజలు సాగు చేసుకుంటున్నా వ్యవసాయ భూమికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని జిల్లా అధికారులను కోరారు. సెప్టెంబర్ 1న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట గిరిజన సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు భూక్యా సూర్య నాయక్, కోయ శ్రీను, రాంబాబు నాయక్, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఫాతిమాపురంలో పుచ్చకాయల వినోద్ రెడ్డి మృతదేహానికి నివాళులు

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఆగస్టు28**

చింతలపూడి నియోజకవర్గం, ఫాతిమాపురం అడ్డరోడ్డు: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు శ్రీ పుచ్చకాయల వినోద్ రెడ్డి మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం ఫాతిమాపురం అడ్డరోడ్డులోని ఆయన స్వగృహానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ శ్రీ కొయ్యే మోషేను రాజు, చింతలపూడి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ శ్రీ కంభం విజయ రాజు వినోద్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం శోకసంతప్త కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బొడ్డు వెంకటేశ్వరరావుతో పాటు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏలూరు మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు, తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తా రెడ్డి చెన్నకేశవ రెడ్డి చిలుకూరు జానారెడ్డి చల్లా బత్తుల శీను తదితరులు కూడా హాజరై పుచ్చకాయల వినోద్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.



# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం..!

## విజన్ అధికారుల రివ్యూలో ఎమ్మెల్యే జూలకంటి





**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 28**

స్వర్ణాంధ్ర లక్ష్యసాధనకు అమలు చేస్తున్న పథకాలు, విజన్ యాక్షన్ యూనిట్స్, పీ4 అమలు వంటి వాటిపై 175 నియోజకవర్గాలకు కలిపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి గబ్రూ నాయక్, యంగ్ ప్రొఫెషనల్ సాంబశివరావు, నాలెడ్జ్ పార్ట్నర్ వెంకట్రామిరెడ్డి, విజన్ స్టాఫ్ లక్ష్మీనారాయణ, తులస్య నాయక్, సుజాత పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన తరువాత సిబ్బందితో ఎమ్మెల్యే జూలకంటి సమీక్షించారు. నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడే అంశాలు, స్వర్ణాంధ్ర సాధనకు అవసరమయ్యే లక్షాలు, పీ4 బంగారు కుటుంబాలకు తోడ్పాటు, పారదర్శకంగా పీజీఆర్ఎస్ నిర్వాహణ వంటి వాటిపై చర్చించారు.

# కోదండ రాముని దర్శించిన బార్ కౌన్సిల్ సభ్యురాలు జంపన శ్రీదేవి.

**ఒంటిమిట్ట. జనసముద్రం న్యూస్, ఆగస్టు 28:**

రెండవ అయోధ్యగా బాసిల్లుతున్న ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని శుక్రవారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యురాలు జంపన శ్రీదేవి దర్శించారు. ఈమెను టిటిడిఏ అధికారులు పూర్ణకుంభం స్వాగతం పలికారు. అనంతరం సీతారామ లక్ష్మణుల మూలవిరాట్లకు గోత్రనామాలతో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒక మండపం లో ఆమెను దేవాలయ అర్చకులు ఆశీర్వదించారు. అనంతరం కోదండ రామాలయ ప్రాంగణంలో అంగ రంగా వైభవంగా జరుగుతున్న సీతారాముల పౌర్ణమి కళ్యాణంలో పాల్గొని, తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు సిద్ధవటం కోర్ట్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు జి ఆదినారాయణ రావ్, హైకోర్టు న్యాయవాది రాధాకృష్ణ, మరో హైకోర్టు న్యాయవాది ఫణి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ఎండుతున్న గొంతులకు జలామృతం.

**-రూ.1000 కోట్లతో భారీ తాగునీటి ప్రాజెక్టులు..!**
**-మాచర్ల నియోజకవర్గ చరిత్రలో సువర్ణాధ్యాయం..!**
**-జల్ జీవన్ మిషన్,అమృత్ పథకాల ద్వారా కృష్ణా జలాలు..!**
**సెప్టెంబర్ 1న పథకానికి ఘనంగా శంకుస్థాపన**







**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, ఆగష్టు 28;**

తీవ్ర తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న ఎగువ పల్నాడు ప్రాంతమైన మాచర్ల నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం రాకతో ప్రతి ఇంటికీ జల సిరులు బిరబిరా పరుగులు పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. దార్శనికులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రగతి రథంపై నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి జోడి నియోజకవర్గంలో సర్వతోముఖాభివృద్ధి శరవేగంగా జరుగుతోంది"..!

**గ్రామీణ తాగునీటికి రూ.800 కోట్లతో జల్ జీవన్ మిషన్**

మాచర్ల నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల్లో గ్రామీణ తాగునీటి అవసరాలకు రూ.800 కోట్లతో జల్ జీవన్ మిషన్ పైపులైన్ పనులను ఇప్పటికే శరవేగంగా చేపట్టారు. మాచర్ల మండలంలోని విజయపురిసౌత్ వద్దనున్న మేకలగొంది వద్ద సాగర్ జలాలను శుద్దికి అతిపెద్ద వాటర్ ఫిల్టర్ పంపుహౌస్ నిర్మిస్తున్నారు. అక్కడి నుంచి శుద్ధ జలాలను పైపులైన్ల ద్వారా మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, రెంటచింతల, కారంపూడి మండాలకు నీటిని తరలిస్తారు. మరోవైపు అవసరమైన ప్రాంతాల్లో ఇప్పటికే ఓవర్ హెడ్ నీటి ట్యాంకుల నిర్మాణాలు జరుగుతున్నాయి. దాదాపు రూ.1200 కోట్లతో నిర్మిస్తున్న ఈ వాటర్ గ్రిడ్ ఒక్క మాచర్ల నియోజకర్గంలోనే రూ. 800 కోట్లకు పైగా నిధులు వెచ్చించనున్నారు. ఈ వాటర్ గ్రిడ్ అందుబాటులోకి వస్తే దాదాపు తాగునీటి ఎద్దడిని పూర్తిస్థాయిలో శాశ్వతంగా చెక్ పెట్టవచ్చునని అధికారులు చెబుతున్నారు.

**-మాచర్ల మున్సిపాలిటీ చరిత్రలో సువర్ణాధ్యయం..!**

1983 లో మేజరు పంచాయతీగా ఉన్న మాచర్ల ను గ్రేడ్ -3 మున్సిపాలిటీ గా ప్రకటిస్తూ అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ తరువాత గ్రేడ్-2 గా అప్ గ్రేడ్ అయ్యింది. మాచర్ల మున్సిపాలిటీ పరిధి రానున్న 25 ఏళ్లకు సరిపడా తాగునీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం సమగ్ర తాగునీటి సరఫరా ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. రెండు దశాబ్ధాలుగా తాగునీటి కోసం ప్రజలు మున్సిపల్ ట్యాంకర్లు.., నీటి వ్యాపారం చేసే ప్రైవేటు వ్యవస్థలపై ఆధారపడి నెలవారీ డబ్బులిచ్చి మరి తాగునీటికి కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థితిని ఇక బయటపడనున్నది. కేంద్ర ప్రభుత్వ పథకం అమృత్ 2.0 స్కీమ్ ద్వారా దాదాపు రూ. 146 కోట్లకు పైగా నిధులతో ప్రతి ఇంటికీ తాగునీటి కులాయిలతో శుద్ధ జలాలను అందించేందుకు వచ్చే నెల 1వ తేదీన పట్టణంలోని శ్రీనివాస మహాల్ సెంటర్ నందు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.

**-వచ్చే ఏడాది నాటి ఇంటింటికీ బుగ్గవాగు జలాలు..!**

మాచర్ల మున్సిపాలిటీ పరిధిలోని వచ్చే ఏడాది నాటికి బుగ్గవాగు రిజర్వాయర్ నుంచి కృష్ణా జలాలను అమృత్ పథకం 2.0లో భాగంగా ప్రతి ఇంటికీ కుళాయిలు ద్వారా శుద్ధి చేసిన జలాలను అందించనున్నది కూటమి ప్రభుత్వం. వేసివి కాలం వచ్చిందంటే సాగర్ కుడి కాలువకు నీరు ఆగిపోవడం, మున్సిపాలిటీ క్వారీలో నీరు ఇంకిపోవడం వంటివి సర్వసాధారణంగా ఎదురయ్యే సమస్య. తీవ్ర తాగునీటి ఎద్దడికి దారితీసే పరిస్థితుల్లో పట్టణ జీవనం కనీస అవసరాలకు నీరు అందక కడు దుర్భరంగా మారేది. తాగునీటి కోసం ప్రత్యేక బడ్జెట్ పెట్టి.., ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించినప్పటికీ అనుకున్న లక్ష్యాలను మున్సిపాలిటీ అందుకోలేక ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తేవి. ఈ క్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పట్టణంలోని తాగునీటి ఇబ్బందులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా.., కేంద్రంతో సంప్రదింపులు జరిపి అమృత్ స్కీమ్ 2.0 ద్వారా నిధులను మాచర్ల మున్సిపాలిటీకి కేటాయింపులు జరిపింది కూటమి ప్రభుత్వం. రూ. 146 కోట్ల పైగా నిధులతో నిర్మించే ఈ వాటర్ గ్రిడ్ ను యుద్ధ ప్రతిపాదికన నిర్మించేందుకు మేఘా ఇంజినీరింగ్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ గుత్తేదారు సంస్థ వచ్చే నెల నుంచి పనులను ప్రారంభించనున్నది.

**అమృత్ వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ రోడ్డు మ్యాప్ ఇలా .. !**

అమృత్ 2.0 ద్వారా దాదాపు రూ.146 కోట్ల వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ పనులను దక్కించుకున్న మేఘా ఇంజినీరింగ్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ గుత్తేదారు సంస్థ ముందుగా బుగ్గవాగు రిజర్వాయర్ ద్వారా తాగునీటిని లిఫ్ట్ ద్వారా ఎత్తిపోసేందుకు కావాల్సిన మౌళిక సదుపాయాలను సిద్ధం చేస్తోంది. ఆ తరువాత మాచర్ల మున్సిపాలిటీ పంపు హౌస్ నందు ఎకరం నర ఖాళీ స్థలంలో నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లోకి నీటిని బుగ్గవాగు నుంచి పైపులైన్ సహకారంతో తరలిస్తారు. అక్కడ శుద్ధి చేసిన జలాలను మున్సిపాలిటీలో పంపు హౌస్ నందు అందుబాటులో ఉన్న 22 లక్షల కెపాసిటీ వాటర్ స్టోరేజ్ ఉన్న రెండు వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకులకు నీటిని నింపుతారు. ఆ తరువాత ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా మాచర్ల పట్టణంలో ఫైర్ స్టేషన్ వద్ద ( 10 లక్షల వాటర్ కెపాసిటీ ), రోప్ వే కాలనీ లో ( 8 లక్షల వాటర్ కెపాసిటీ), టిడ్కో ఇళ్ల సముదాయాల వద్ద ( 6 లక్షల వాటర్ కెపాసిటీ), వినాయకునిగుట్టపై ( 5 లక్షల వాటర్ కెపాసిటీ), లింగాపురం కాలనీ (3 లక్షల వాటర్ కెపాసిటీ) వంటి ప్రాంతాల్లో నూతనంగా వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మాణాలు జరిపి, 24 గంటలకు తాగునీటి అందించేందుకు చర్యలు తీసుకుంటారు. మరోవైపు వచ్చే ఏడాది నాటికి పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేసి, ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రణాళికబద్ధంగా అధికార యంత్రాంగం అడుగులు వేస్తోంది.

# గుడ్లవల్లేరు మండలంలో రూ.74 లక్షలతో రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.28.**

విన్నకోటలో రెండు కీలక రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పిస్తున్నాం:ఎమ్మెల్యేరాముగుడివాడనియోజకవర్గం లో అభివృద్ధి పనులు జోరుగా కొనసాగుతున్నాయి. గుడ్లవల్లేరు మండలంలో సాస్కి నిధులతో చేపట్టనున్న రూ.74 లక్షల విలువైన రెండు రోడ్ల అభివృద్ధి పనులకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శ్రీకారం చుట్టారు. విన్నకోట గ్రామంలో రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.

విన్నకోట గ్రామంలో సాస్కి నిధులతో చేపట్టనున్న రోడ్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.

విన్నకోట విలేజ్ రోడ్డు నుంచి సుబ్బి చెరువు రోడ్డు వరకు రూ.9 లక్షలతో, విన్నకోట ఆర్ అండ్ బి రోడ్డు నుంచి కట్టమని చెరువుచింతలకుంట రోడ్డు వరకు రూ.65 లక్షలతో రోడ్ల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.

అభివృద్ధి పనుల ప్రారంభ కార్యక్రమాల్లో జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, మండల టిడిపి అధ్యక్షుడు పోలవరపు వెంకటరావు, టిడిపి నాయకులు వల్లభనేని వెంకట్రావు,వల్లభనేని రంగబాబు, కొండలమ్మ గుడి చైర్మన్ ఈడే మోహన్,కాపు కార్పొరేషన్ డైరెక్టర్ సాయన పుష్పవతి, వెనిగళ్ళ నాగేశ్వరరావు,జగన్మోహన్రావు,కొడాలి రామరాజు వల్లభనేని నవాబు, డిసి ఆంజనేయులు, జె ఎస్ పి పేర్ని జగన్,అబ్దుల్ సత్తార్, పెద్దిబోయిన రాజు, పామర్తి సత్తిబాబు, చింతలకుంట నాయకులు పార్టీ అధ్యక్షులు బెజవాడ వెంకయ్య, ఈడే చంద్రశేఖర్, శ్రీనివాసరావు, బెజవాడ సూర్యచంద్రరావు, అబ్దుల్ కరీం, మహబూబ్, మోమిన్, మోహన్ రావు, పడమటి సుబ్బారావు, నాగమల్లేశ్వరరావు, ప్రభుత్వ అధికారులు పంచాయతీరాజ్ డి ఈ. రవి, ఏఈ పృథ్వి,విన్నకోటనాయకులుపెనుమాల కాంతారావు, కూనపురెడ్డి వెంకట కృష్ణయ్య ,పేర్ని ఏసు కుమార్,శా యన సుధాకర్,సూరిశెట్టి రాజబాబు, పేర్నివెంకటేశ్వరరావు,శ్రావణం జగన్నాథరావు,చెత్త జల్లు మురళీకృష్ణ,రాజు కూటమి నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.













# రక్షాబంధన్ వేడుకల్లో వెల్లివిరిసిన అన్నాచెల్లెళ్ల అనుబంధం.

## రిపోర్టర్ ఆనంద్ కుమార్‌కు రాఖీ కట్టిన జి. నవ్య..

**కుందుర్పి ఆగస్ట్,28, జనసముద్రం న్యూస్ :**

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్ వేడుకలు రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జనసముద్రం రిపోర్టర్ ఆనంద్ కుమార్‌కు జి. నవ్య ఆప్యాయంగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట తల్లి దీవెనలు తీసుకునే, మరియు ఆదిశక్తి అమ్మవారు కుందుర్పమ్మ ఆశీస్సులు తీసుకున్నారు.

ఈ సందర్భంగా జి. నవ్య ఆనంద్ కుమార్‌కు రాఖీ కట్టి, సోదరుడిగా తనకు ఎల్లప్పుడూ అండగా ఉండాలని ఆకాంక్షించారు.



అనంతరం ఆనంద్ కుమార్ ఆమెకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సోదరికి తన వంతు అండగా నిలుస్తానని తెలిపారు. రాఖీ కట్టిన అనంతరం ఇరువురూ పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

రక్షాబంధన్ పండుగ కేవలం రాఖీ కట్టే కార్యక్రమం మాత్రమే కాకుండా, అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ఆత్మీయతను, పరస్పర గౌరవాన్ని, జీవితాంతం కొనసాగే అనుబంధాన్ని గుర్తుచేసే పవిత్రమైన వేడుకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆనంద్ కుమార్‌కు జి. నవ్య రాఖీ కట్టిన దృశ్యం ఆప్యాయతను ప్రతిబింబించింది.

# ఉచిత దంత వైద్య శిబిరం

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 28/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక రఘుదేవపురం గ్రామంలోని డాక్టర్ సత్యం రమేష్ బాబు ఆసుపత్రి నందు శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సీతానగరం మండలం శాఖ శాఖ ఆధ్వర్యంలో శాఖ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో రాజమహేంద్రవరం చెందిన చైత్ర డెంటల్ కేర్ డాక్టర్ మౌలిక సాయి సంతోషి పాల్గొని, సుమారు 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఎస్. సుధాకర్, కాండ్రు శ్రీనివాసరావు, పుక్కాల శ్రీనివాస్, రాజు, భార్గవి, ఎస్.బాలయోగి, కృష్ణ, కాండ్రు విశ్వనాథం, సత్యం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చి, బిల్డింగ్ లు నిర్మించి ఇవ్వాలని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, జిల్లా కలెక్టర్

## జి.రాజకుమారి గణియా లకు వినతి పత్రం సమర్పించిన ప్రెస్ క్లబ్ నాయకులు.




**పాములపాడు ఆగస్టు 28 జనసముద్రం న్యూస్,ప్రతినిధి**
మండలకేంద్రమైన పాములపాడులోని, తహసిల్దార్ కార్యాలయం దగ్గర ప్రత్యేక గ్రీవెన్స్ కు హాజరైన నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ లకు జర్నలిస్టులకు ప్రభుత్వం అనువైన చోట ఇంటి స్థలాలు ఇచ్చి, బిల్డింగులు కట్టించి ఇవ్వాలని, గతంలో మాదిరిగా రైల్వే పాసులు కూడా మంజూరు చేయాలని కోరుతూ సోషల్ మీడియా ప్రతినిధులు ఎస్.షర్ఫుద్దీన్ అలి, జి.గోవిందు, భావన వినోద్ కుమార్, కే.అంకన్న, వెంకట శివుడు, దక్కా శ్రీకాంత్, షేక్.రఫీ, శివారెడ్డి, బి.స్వాములు, జి.ప్రవీణ్ కుమార్, కే.మోషే, ఆర్.మురళీమోహన్, ఎం.శ్రీనివాసరావు, నాగ స్వామి నాయక్, తదితరులు వినతి పత్రం సమర్పించారు.
స్పందించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఆర్డిఓ లు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి, త్వరలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.




# ఘనంగా ముక్కాలరాజా 54వ వర్ధంతి

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 28**
విజయపురిసౌత్ లోని పార్క్ సెంటర్ లో ముక్కాలరాజా 54వ వర్ధంతి కార్యక్రమాన్ని కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ముందుగా ముక్కాలరాజా విగ్రహానికి కెసిపి సీనియర్ జనరల్ మేనేజర్ వి. వెంకటరమణ కొబ్బరికాయలు కొట్టి పూలమాల వేసి నివాళు లర్పించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టునిర్మాణానికి మూలపురుషుడు ముక్కాలరాజా అని కొనియాడారు. ఆనాడు బంజరు భూములుగా ఉన్న పొలాలు నేడు సిరులు పండించే భూములుగా మారటానికి ఆయన చేసిన విశేష కృషిని కొనియాడారు.
సర్ ఆర్థర్ కాటన్ చెప్పినట్లు నీరు ద్రవ రూపంలో ఉన్న బంగారము అనే సూక్తిని బలంగా నమ్మిన వ్యక్తి ముక్కాలరాజా అని అన్నారు. తన సొంత నిధులను వెచ్చించి ఖోస్లా కమిటీకి సాగర్ డ్యాం




ప్లాన్ ఇచ్చి, అడవిలో రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి మార్గం సుగమం చేశారని తెలిపారు.




గుంటూరు, ప్రకాశం, నల్గొండ, ఖమ్మం జిల్లాల ప్రజలు సాగర్ జలాలతో పంటలు పండించుకుని సుఖశాంతులతో ఉన్నారంటే దానికి కారణం ముక్కాలరాజానే అని అన్నారు.
ఈ కార్యక్రమంలో కెసిపి హెచ్ఓడీలు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.
ఫోటో క్యాప్షన్: విజయపురిసౌత్ లో ముక్కాలరాజా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కెసిపి సీనియర్ జనరల్ మేనేజర్ వెంకటరమణ, ఉద్యోగులు.

# వైభవంగాఒంటిమిట్ట కోదండ రాముడికి కల్యాణం

## భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 28:**
ప్రతి పౌర్ణమి సందర్భంగా రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో నిర్వహించే శ్రీ సీతారాముల పౌర్ణమి కల్యాణ మహోత్సవం శుక్రవారం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది.
తిరుమల తిరుపతి దేవస్థానాలు ఆధ్వర్యంలో వేదపండితులమంత్రోచ్ఛారణలు,మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా కల్యాణ వేడుకలను నిర్వహించారు.
ముందుగా స్వామివారికి నిత్యారాధనలు, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులైన శ్రీ సీతారామలక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారికి వైదిక సంప్రదాయాల ప్రకారం కల్యాణ ఘట్టాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.
వేదఘోషలు, గోవింద నామస్మరణల మధ్య సాగిన ఈ దివ్యోత్సవం భక్తులను భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.
కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు జిల్లా



నలుమూలలతో పాటు పొరుగు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.
కల్యాణ సమయంలో స్వామివారికి పట్టువస్త్రాలు, మంగళసూత్రం, తలంబ్రాలు సమర్పించి విశేష పూజలు నిర్వహించారు. దంపతులు కుటుంబ సౌఖ్యం, సిరిసంపదలు, ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.
కల్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు,



అక్షింతలు పంపిణీ చేశారు. ఉత్సవ నిర్వహణలో ఆలయ అర్చకులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.
ప్రతి పౌర్ణమి నిర్వహించే ఈ కల్యాణ మహోత్సవానికి ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది.
శ్రీ సీతారాముల కల్యాణాన్ని తిలకిస్తే దాంపత్య సౌఖ్యం, సంతానాభివృద్ధి, సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ నేపథ్యంలో ప్రతి నెలా జరిగే పౌర్ణమి కల్యాణానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది.

# పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగ సమస్యకు చక్కటి పరిష్కారం

## ఎమ్మెల్యే డాక్టర్, నెలవల విజయశ్రీ



**నెల్లూరు, ఆగస్టు 28, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
సూళ్లూరుపేట నియోజకవర్గంలోని సెజ్ ల పరిధిలో ఏర్పాటు అవుతున్న పరిశ్రమలతో నిరుద్యోగ సమస్యకు కొంత పరిష్కారం ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సూచించారు.



శుక్రవారం ఆమె మేనకూరు సెజ్ పరిధిలోని అత్తివరం గ్రామపంచాయతీలో 57 కోట్లతో నిర్మించిన నూతన ఓక్టం లైఫ్ సైన్సెస్ పరిశ్రమను ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో పారిశ్రామిక అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. తడ మండలం శ్రీ సిటీ, మాంబట్టు సెజ్ లతోపాటు, నాయుడుపేట, ఓజిలి మండలాలపరిధిలో ఉన్న పారిశ్రామికవాడలోకూడా ఎన్నో పరిశ్రమలు ఏర్పాటు కావడం ఆయా పరిసర ప్రాంత నిరుద్యోగులకు చక్కటి అవకాశం అని పేర్కొన్నారు. ఓక్టం లైఫ్ సైన్సెస్ పరిశ్రమలో స్థానిక నిరుద్యోగులకు అర్హతను బట్టి అవకాశం కల్పించాలని వారికి సూచించారు. ఈ కర్మాగారం ద్వారా ఔషధాలకు అవసరమైన ముడి సరుకుని తయారుచేసి ఎగుమతి చేయడం మన ప్రాంతానికి వచ్చిన మంచి అవకాశం అని వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి నెలల సుబ్రహ్మణ్యం, పార్టీ అధ్యక్షులు 786 రఫీ, సంచి కృష్ణయ్య, పలువురు టిడిపి నాయకులు కర్మాగార యాజమాన్యం పాల్గొన్నారు.

# పూజల పేరుతో రూ.50 లక్షలు వసూలు.. మహిళ దారుణ హత్య!

## అదృశ్యం కేసు దర్యాప్తులో సంచలన విషయాలు.. పొలంలో మృతదేహం పూడ్చినట్లు అనుమానం



**అర్ధవీడు ఆగస్టు 28 (జన సముద్రం న్యూస్)**
మార్కాపురంజిల్లా అర్ధవీడుమండలం వీరభద్రపురం గ్రామంలో ఓ మహిళ దారుణ హత్యకు గురైన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. పెద్దారవీడు మండలం ప్రగల్లపాడు గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి అనే మహిళ జూలై 21వ తేదీ నుంచి కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు పెద్దారవీడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.
అదృశ్యమైన ఆదిలక్ష్మి కోసం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆమె మొబైల్ ఫోన్ చివరి సిగ్నల్ ఆధారంగా విచారణ కొనసాగించగా, ఆమె హత్యకు గురై ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమయ్యాయి.



**మృతురాలు ఆదిలక్ష్మి (35) ఫైల్ ఫోటో...**



**హంతకురాలు రాజమ్మ ఫైల్ ఫోటో...**

వీరభద్రపురం గ్రామానికి చెందిన రాజమ్మ అనే మహిళ పూజల ద్వారా నగదు వృద్ధి చేస్తానని నమ్మించి ఆదిలక్ష్మి నుంచి సుమారు రూ.50 లక్షల వరకు నగదు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే నగదు పెరగకపోవడంతో డబ్బులు తిరిగి ఇవ్వాలని ఆదిలక్ష్మి రాజమ్మపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం.
డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పి ఆదిలక్ష్మిని తన గ్రామానికి పిలిపించి గొంతు నులిమి హత్య చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు తెలుస్తోంది. అనంతరం మృతదేహాన్ని బెడ్‌షీట్‌లో చుట్టి ప్లాస్టిక్ టబ్బులో పెట్టి, తలపై మోసుకుంటూ సుమారు రెండు కిలోమీటర్లు నడిచి తాను కౌలుకు తీసుకున్న పొలంలో పూడ్చిపెట్టినట్లు సమాచారం.
అలాగే ఆదిలక్ష్మి మొబైల్ ఫోన్‌ను సమీపంలోని చెక్‌డ్యామ్ నీటి కుంటలో పడేసినట్లు తెలుస్తోంది. హత్య అనంతరం ఏమీ తెలియనట్లుగా కుటుంబ సభ్యులతో కలిసి కారులో కాశీకి వెళ్లి వచ్చినట్లు సమాచారం.
మరికొందరి నుంచి నగదు వసూలు చేసినట్లు ఆరోపణలు రాజమ్మ ఆదిలక్ష్మి ఒక్కరి నుంచే కాకుండా మరో పది మందికి పైగా వ్యక్తుల నుంచి కూడా పూజల పేరుతో నగదు వసూలు చేసినట్లు సమాచారం. ఈ ఆరోపణలపై పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.
ప్రస్తుతం ఆదిలక్ష్మి మృతదేహాన్ని వెలికితీసే ప్రక్రియను అధికారులు చేపడుతున్నారు.
మృతదేహం వెలికితీత, పోస్టుమార్టం నివేదిక అనంతరం హత్యకు సంబంధించిన మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఘటనపై పోలీసులు అధికారికంగా వెల్లడించే వివరాల కోసం స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram